**మంచిమాట**

తన ధన నష్టాన్ని,
తన మానసిక దురవస్థను,
తన ఇంట్లోని కలహాల్ని,
తనకు జరిగిన మోసాన్ని,
తాను పొందిన
అవమానాన్ని... నలుగురికీ
తెలియనివ్వకపోవడం
వివేకి లక్షణం.

మానవాళికి

# జనం వార్త

ప్రతి అక్షరం.. జనం కోసం..

TGTEL/25/A1132



'జనం వార్త'
మీ వ్యాపార, ఉద్యోగ,
రాజకీయ, వివాహ,
జన్మదిన తదితర ప్రకటనల
కోసం సంప్రదించండి...
సెల్ : 8522 055 889

మేడ్చల్ | సంపుటి : 1 | సంచిక : 344 | శుక్రవారం , జూన్ 12, 2026 | పేజీలు - 8 | వెల: 2 /- | ఎడిటర్ : దూసరి రవీందర్ గౌడ్

## ఈ రాత్రికే భీకర దాడులు తప్పవు

### - మరోమారు ఇరాన్‌కు ట్రంప్ హెచ్చరికలు



**వాషింగ్టన్,జూన్ 11 :** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి ఇరా న్‌కు తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు. 'ఈరోజు రాత్రి ఇరాన్‌పై చాలా తీవ్రంగా దాడి చేస్తాం' అని తన సోషల్ మీడియా 'ట్రూత్' ద్వారా వెల్లడించారు. ట్రంప్ ప్రకటన పశ్చిమాసియా దేశా లలో ఉద్రిక్తతలను మరింత పెంచింది. కేవలం సైనిక చర్యలకే పరిమితం మిగతా2లో...

## మోడీ పాలనలో సామాన్యుల బతుకు దుర్భరం

### - మీనాక్షినటరాజన్ పై తెలంగాణలో ఎక్కడా కేసు లేదు
### - టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్



**న్యూఢిల్లీ,జూన్ 11 :** ప్రధానమంత్రి నరేంద్రమోదీ హయాం లో దేశంలో సామాన్యుడికి ఇబ్బందికర పరిస్థితులు ఉన్నాయని తెలంగాణ టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ధరల పెరుగుదలతో బతుకుడే కష్టంగా మారిందన్నారు. మిగతా2లో...



## సర్ ప్రక్రియపై ఎందుకంత భయం

### దొంగ ఓట్లు తొలగిస్తే భయపడాలా..?
### విపక్షాల తీరుపై మండిపడ్డ బిజెపి నేత రామచంద్రరావు

**సిద్దిపేట,జూన్ 11 :** సర్ ప్రక్రియపై బురదజల్లడమే పనిగా ప్రతిపక్షాలు పెట్టుకున్నామయని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు విమర్శించారు. ఎందుకంత భయమో చెప్పాలన్నారు. దొంగోట్లను తొలగించడం ఎన్నిక లసంఘం విధి అన్నారు. గతంలో ఎస్ఐఆర్ నిర్వహించినప్పుడు భాజపా మద్దతిచ్చిందని, ఇప్పుడు మాత్రం రాజకీయ ప్రయోజనాల కోసం ప్రతిపక్షాలు భాజపాపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నాయని రామచందర్‌రావు విమర్శించారు. సిద్దిపేట జిల్లా మిగతా2లో...

# దేశాభివృద్ధికి విద్య, వైద్యమే బలమైన పునాది

- విద్య,వైద్యంతోనే వికసిత్ భారత్-2047 లక్ష్యం సాధ్యం
- వెనకబాటు నిర్మూలనకే యంగ్ ఇండియా స్కూల్స్ నిర్మాణం
- సామాజిక వెనకబాటుకు విద్యలేమి కారణంగా తేలింది
- తెలంగాణ అభివృద్ధి నమూనాపై ప్రత్యేకంగా ప్రస్తావన
- నీతి ఆయోగ్ సమావేశంలో సిఎం రేవంత్ ప్రసంగం
- తెలంణాకు ఐఐఎం అసవరాన్ని గుర్తించాలని వినతి
- ప్రధాని మోడీతో ప్రత్యేక భేటీలో పలు ప్రాజెక్టులపై చర్చ

**న్యూఢిల్లీ,జూన్ 11 :** దేశాభివృద్ధికి విద్య, వైద్యమే బలమైన పునాది అని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. వికసిత్ భారత్-2047 లక్ష్యం నెరవేరాలంటే ప్రతి పౌరుడికి నాణ్యమైన విద్య, మెరుగైన వైద్యం అందాలని సూచించారు. తెలంగాణ కులసర్వేలో భూమి, డబ్బు కంటే విద్యే సామాజిక వెనుకబాటుకు కారణమని తేలిందని అన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ అధ్యక్షతన గురువారం ఢిల్లీలో జరిగిన 11వ నీతి ఆయోగ్ గవర్నింగ్ కౌన్సిల్ సమావేశంలో సీఎం రేవంత్‌రెడ్డి పాల్గొన్నారు. మిగతా2లో...





## ఎపిలో నేటినుంచి బడిగంటలు

### - రెండు నెలల విరామం తరవాత తెరుచుకుంటున్న స్కూళ్లు

**అమరావతి,జూన్ 11 :** ఆంధ్రప్రదేశ్‌లో బడిగంటకు వేళాయింది. దాదాపు రెండు నెలల విరామం తర్వాత స్కూళు తెరుచుకోబోతున్నాయి. శుక్రవారం నుంచి స్కూళ్లు పున:ప్రారంభం అవుతున్నాయని విద్యాశాఖ తెలిపింది. ఈ మేరకు ఏడాది క్యాలెండర్‌ను విడుదల చేసింది. 229 పని దినాలు, 87 రోజులు సెలవు దినాలుగా ప్రకటించింది. పరీక్షల షెడ్యూల్‌ను సైతం విద్యాశాఖ విడుదల చేసింది. రెండు నెలల పాటు చిన్నారులు మిగతా2లో...

## ఖమ్మం రైతాంగానికి శాశ్వత సాగునీటి భద్రత

### - ప్రాజెక్టుల పూర్తి కోసం ప్రత్యేక కార్యాచరణ
### - మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టీకరణ



**హైదరాబాద్,జూన్ 11 :** ఖమ్మం రైతాంగానికి శాశ్వత సాగునీటి భద్రతే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా నీటిపారుదల ప్రాజెక్టుల పూర్తి కోసం ప్రత్యేక కార్యాచరణ రూపొందించనున్నట్లు తెలిపారు. గురువారం జలసౌధలో ఉమ్మడి ఖమ్మం జిల్లా నీటిపారుదల ప్రాజెక్టులపై మంత్రి సమీక్ష నిర్వహించారు. సీతమ్మసాగర్ సహా అన్ని ప్రాజెక్టులను వేగవంతంగా పూర్తి చేస్తామని వెల్లడించారు. ఖమ్మం జిల్లాలో మిగతా2లో...



## ప్రత్యేక ప్రణాళికతో గోదావరి పుష్కరాలు

### - భక్తుల కోసం ఆర్టీసీ ప్రత్యేక సర్వీసులు
### - మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడి

**సిద్దిపేట,జూన్ 11 :** రాబోయే 2027 గోదావరి పుష్కరాల కోసం ప్రత్యేక ప్రణాళికతో ముందుకు వెళ్తున్నామని మంత్రి పొన్నం ప్రభాకర్ వ్యాఖ్యానించారు. ఇప్పటికే గోదావరి తీర ప్రాంతాల అభివృద్ధికి మిగతా2లో...

## ఫ్యూచర్ సిటీని వందశాతం రద్దు చేస్తాం

### అక్కడి భూములు ఫార్మా కోసం సేకరించాం: మాజీమంత్రి హరీష్ రావు ఘాటు విమర్శలు



**హైదరాబాద్,జూన్ 11 :** ఫ్యూచర్ సిటీని వందకు వంద శాతం బీఆర్ఎస్ రద్దు చేస్తుందని మాజీ మంత్రి హరీశ్‌రావు అన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి నిర్వాకం వల్ల రూ.70వేల కోట్ల ఫార్మా పెట్టుబడులు పోయాయన్నారు. ఫార్మా సిటీ రద్దు చేసి భూములు వెనక్కి ఇస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చింది. భూములు ఫార్మాకు కాకుండా మార్పులు చేస్తే చట్టం అంగీకరించదన్నారు. ఫార్మాసిటీ కోసం తాను కూడా 17 ఎకరాల భూమి ఇచ్చాను. ఆ భూములను రియల్ ఎస్టేట్ వ్యాపారం కోసం వాడితే ఊరుకుంటామా అని అన్నారు. ఇప్పటికే పలువురు రైతులు ఈ భూములపై కేసులు వేశారు. జర్నలిస్టులపై ప్రేమ ఉంటే వివాదాలు లేని భూములు ఇవ్వొచ్చు కదా అన్నారు. . ఫ్యూచర్ సిటీలో జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇచ్చినా మేం వ్యతిరేకించం. మిగతా2లో...

## రైతు డిస్కం పేరుతో ఉచిత విద్యుత్‌కు మంగళం



### ధాన్యం సేకరణలో తీవ్ర నిర్లక్ష్యంగా ప్రభుత్వం
### తరుగు, రవాణా పేరుతో రైతుల నుంచి 1200 కోట్లు దోపిడీ
### రైతు పక్షాన తెలంగాణ రక్షణ సేన పోరాటం
### నల్లగొండలో రైతు రౌండ్ టేబుల్ సమావేశంలో కవిత

**నల్గొండ,జూన్ 11 :** తరుగు, రవాణా పేరుతో రైతుల వద్ద నుంచి రూ.1200 కోట్లు కప్పం కట్టించుకున్న సిగ్గు లేని ప్రభుత్వం ఇదంటూ రేవంత్ రెడ్డి సర్కార్‌పై తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం నల్గొండలో రైతు సమస్యలపై ఏర్పాటు చేసిన రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కల్వకుంట్ల కవిత మాట్లాడుతూ.. రైతు డిస్కం పేరుతో ఉచిత విద్యుత్ ఎత్తివేసేందుకు కుట్ర జరుగుతుందన్నారు. అధికారంలోకి వచ్చిన నాటి నుంచి వ్యవసాయశాఖపై సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష నిర్వహించలేదని విమర్శించారు. మట్టి తల్లిని అలుసుగా చూస్తూ వ్యవసాయాన్ని కర్మకు వదిలేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వాలకు ఉక్కు సంకల్పం ఉంటే వ్యవసాయ రంగంలో అద్భుతాలు చేయవచ్చని స్పష్టం చేశారు. వ్యవసాయాన్ని ఒక పరిశ్రమగా గుర్తించి పారిశ్రామిక వేత్తలకు ఇస్తున్న సౌకర్యాలు రైతులకు కూడా ఇవ్వాలని ప్రభుత్వానికి మిగతా2లో...

## అద్దె భవనాలకు ఇక స్వస్తి

### ● ప్రభుత్వ కార్యాలయాలకు సొంత భవనాలు ● ప్రజలకు గౌరవప్రదమైన సేవలే లక్ష్యం ● మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి



**హైదరాబాద్,జూన్ 11** రాష్ట్రంలో ప్రజలకు మరింత సౌకర్యవంతమైన, పారదర్శకమైన పరిపాలన అందించాలనే లక్ష్యంతో ఆర్డీవో, తహసీల్దార్ మరియు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలకు శాశ్వత భవనాలు నిర్మించాలని రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకున్నట్లు రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార, పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఈ భవనాలను హౌసింగ్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో నిర్మించాలని నిర్ణయించినట్లు తెలిపారు.

మిగతా2లో...

TGTEL/25/A1132

మానవాళికి జనంవార్త

ప్రతి అక్షరం.. జనం కోసం..

# ఈ రాత్రికే భీకర దాడులు తప్పవు

(మొదటి పేజీ తరువాయి)

కాకుండా, ఇరాన్‌కు అత్యంత కీలకమైన చమురు, సహజవాయు మౌలిక వసతులపై కూడా నియంత్రణ సాధించే దిశగా అడుగులు వేయనున్నట్లు ట్రంప్ ప్రకటించారు. ఇరాన్‌కు ప్రధాన చమురు ఎగుమతి కేంద్రంగా ఉన్న ఖర్గ్ ద్వీపం సహా పలు చమురు మౌలిక వసతులను నియంత్రణలోకి తీసుకుంటామని పేర్కొన్నారు. గతంలో వెనెజువెలాపై అనుసరించిన వ్యూహంతోనే ఇరాన్‌ను నియంత్రణలోకి తీసుకుంటామన్నారు. ఇరాన్ నౌకాదళం, వాయుసేన, రాడార్, క్షిపణి నిరోధక వ్యవస్థలతో పాటు రక్షణ రంగానికి చెందిన అన్ని వ్యవస్థలు ఇప్పటికే నాశనమయ్యాయి. సమీప భవిష్యత్తులో ఖర్గ్ ద్వీపాన్ని, ఇతర చమురు కేంద్రాలను స్వాధీనం చేసుకుని ఆయా మార్కెట్లపై నియంత్రణ సాధిస్తాం. వెనెజువెలాలో చేసిన మాదిరిగానే ఇరాన్‌లో కూడా మా ప్రణాళిక ఉంటుంది' అని ట్రంప్ పేర్కొన్నారు.

# ఎపిలో నేటినుంచి బడిగంటలు

(మొదటి పేజీ తరువాయి)

ఆటాపాటలతో ఎంజాయ్ చేశారు. కుటుంబ సభ్యులతో సరదాగా గడిపారు. ఇప్పుడు మళ్లీ బ్యాగ్‌లు భుజాన వేసుకుని.. పుస్తకాలతో కుస్తీ పట్టే సమయం దగ్గర పడింది. నేటితో వేసవి సెలవులు ముగియడంతో లక్షలాది మంది విద్యార్థులు మళ్లీ బడి బాట పట్టనున్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర విద్యాశాఖ 2026-27 విద్యా సంవత్సరానికి సంబంధించిన అకడమిక్ క్యాలెండర్‌ను విడుదల చేసింది. విద్యాశాఖ రూపొందించిన షెడ్యూల్ ప్రకారం.. ఈ విద్యా సంవత్సరంలో మొత్తం 229 పని దినాలు ఉండగా, 87 రోజులు సెలవులు కేటాయించారు. విద్యార్థుల విద్యా ప్రగతితో పాటు పాఠ్యాంశాల పూర్తి, పరీక్షల నిర్వహణకు అనుగుణంగా ఈ క్యాలెండర్‌ను రూపొందించినట్లు అధికారులు తెలిపారు. ఈ విద్యా సంవత్సరంలో దసరా, సంక్రాంతి, క్రిస్మస్ తదితర ప్రధాన పండుగల సందర్భంగా సెలవులను ప్రకటించారు. అలాగే ప్రభుత్వ సెలవులు, ఆదివారాలు కలిపి మొత్తం 87 రోజుల విరామం లభించనుంది.అంతేకాకుండా విద్యాశాఖ వార్షిక పరీక్షలు, త్రైమాసిక, అర్ధవార్షిక పరీక్షల షెడ్యూల్‌ను కూడా విడుదల చేసింది. విద్యా ప్రమాణాలను మెరుగుపరచడం, సమయపాలన పాటించడం లక్ష్యంగా పరీక్షల తేదీలను ముందుగానే ప్రకటించినట్లు పేర్కొంది. దీంతో విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు తమ ప్రణాళికలను ముందుగానే సిద్ధం చేసుకునే అవకాశం లభించనుంది. రాష్ట్రవ్యాప్తంగా పాఠశాలల ప్రారంభానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు విద్యాశాఖ అధికారులు వెల్లడించారు. పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు, పాఠ్యపుస్తకాల పంపిణీ, మధ్యాహ్న భోజన పథకం అమలు తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలిపారు. కొత్త విద్యా సంవత్సరం ప్రారంభం కావడంతో విద్యార్థులు ఉత్సాహంగా పాఠశాలలకు హాజరై విద్యలో మరింత రాణించాలని విద్యాశాఖ ఆకాంక్షించింది.

# సర్ ప్రక్రియపై ఎందుకంత భయం

(మొదటి పేజీ తరువాయి)

కుకునూర్‌పల్లి మాత్‌పల్లిలో నిర్వహిస్తున్న భాజపా జిల్లా స్థాయి శిక్షణ తరగతుల్లో రామచందర్‌రావు పాల్గొని మాట్లాడారు. కేరళ, కర్ణాటక, తెలంగాణ సహా పలు రాష్ట్రాల్లో ఎస్‌ఐఆర్ పక్రియ కొనసాగుతోందన్నారు. ఓటు హక్కు ఉన్న ప్రాంతంలోనే ఓటు వినియోగించేందుకు వీలు కల్పించడమే ఎస్‌ఐఆర్ ప్రధాన ఉద్దేశమని స్పష్టం చేశారు. రాష్ట్రంలో ప్రత్యామ్నాయ రాజకీయ శక్తిగా ఎదుగుతుండటంతో ప్రజలు భాజపాను విశ్వసిస్తున్నారని పేర్కొన్నారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వాలు రైతులు, విద్యార్థులు, ఉద్యోగులతో పాటు అన్ని వర్గాలను మోసం చేశాయని ఆరోపించారు. ఓటర్ల జాబితా ప్రక్షాళన కోసమే ఎస్‌ఐఆర్ పక్రియను నిర్వహిస్తున్నట్లు మెదక్ ఎంపీ రఘునందన్‌రావు తెలిపారు. దీనిని రాజకీయ కోణంలో చూడకుండా ప్రజల్లో ఉన్న అపోహలు తొలగించాలని సూచించారు. ఎస్‌ఐఆర్ అమలులో ప్రభుత్వం పూర్తిస్థాయి పారదర్శకత పాటించాలని డిమాండ్ చేశారు.

# మోడీ పాలనలో సామాన్యుల బతుకు దుర్భరం

(మొదటి పేజీ తరువాయి)

నిత్యావసర ధరలు పెరుగుతూ పోతున్నాయని అన్నారు. పెట్రోల్, డీజిల్ నిత్యవసరాల ధరలు రోజురోజుకూ పెరిగిపోతున్నాయని ధ్వజమెత్తారు. గృహిణులను ఇబ్బంది పెట్టేలా ఎల్పీజీ గ్యాస్ ధరలు పెరుగుతున్నాయని చెప్పుకొచ్చారు. ఈరోజు (గురువారం) ఢిల్లీ వేదికగా మహేశ్ గౌడ్ మీడియాతో మాట్లాడారు. దేశవ్యాప్తంగా జాతీయస్థాయి నుంచి గ్రామస్థాయి వరకు చేపట్టాల్సిన ఉద్యమ కార్యాచరణపై ఏఐసీసీ సమావేశంలో చర్చించామని మహేశ్ గౌడ్ తెలిపారు. తెలంగాణలో ఎక్కడా మీనాక్షి నటరాజన్‌పై కేసు నమోదు కాలేదని స్పష్టం చేశారు. రాజకీయ కక్షతో ఉద్దేశపూర్వకంగా మహిళా అని కూడా చూడకుండా మీనాక్షి నటరాజన్ నామినేషన్ తిరస్కరించారని ఆగ్రహించారు. ఇది ప్రజాస్వామ్యానికి గొడ్డలిపెట్టు.. దేశ చరిత్రలో ఇలా ఎప్పుడు జరగలేదని చెప్పుకొచ్చారు. బీజేపీ వినాశకర రాజకీయాలు చేస్తోందని మహేశ్ కుమార్ గౌడ్ ధ్వజమెత్తారు.

# ప్రత్యేక ప్రణాళికతో గోదావరి పుష్కరాలు

(మొదటి పేజీ తరువాయి)

మాస్టర్ ప్లాన్ తయారు చేశామన్నారు. పుష్కరాలకు ఆర్టీసి ప్రత్యేక బస్సులు నడుపుతుందన్నారు. నాలుగు జిల్లా కేంద్రాలకు ఫోర్‌లైన్స్ రోడ్డు ఉన్న హుస్నాబాద్‌ను మరింత అభివృద్ధి చేస్తున్నామని.. డ్రైనేజీ సిస్టమ్ అభివృద్ధి చేస్తామని పేర్కొన్నారు. గురువారం హుస్నాబాద్ బస్టాండ్‌ని ఆర్టీసీ ఎండీ నాగిరెడ్డితో కలిసి మంత్రి పొన్నం ప్రభాకర్ పరిశీలించారు. బస్టాండ్‌లో ప్రయాణికులతో మాట్లాడి బస్సుల వివరాలు, మౌలిక సదుపాయాలు గురించి అడిగి మంత్రి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మీడియాతో మాట్లాడారు. పెరుగుతున్న పట్టణానికి అనుగుణంగా ఇంజినీరింగ్ కాలేజీ, టూరిజం, మెడికల్ కాలేజీ ఇండస్ట్రియల్ కారిడార్ ద్వారా అభివృద్ధి జరుగుతుందని వివరించారు. ప్రయాణికుల సంఖ్య.. బస్టాండ్ రెవెన్యూ పరంగా ముందుందని తెలిపారు. ప్రతిరోజూ 35 వేల మంది ప్రయాణికులు ఇక్కడి నుంచి వెళ్తుంటారని చెప్పుకొచ్చారు. హుస్నాబాద్ బస్టాండ్‌ని పెద్ద షాపింగ్ మాల్‌గా అభివృద్ధి చేస్తామని.. మౌలిక సదుపాయాలు కల్పిస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు.

# ఇగ్నైట్ పేరుతో క్యూనెట్ కొత్త అవతారం

## - 5వేల కోట్ల భారీ కుట్ర భగ్నం చేశాం: సిపి సజ్జన్నార్



**హైదరాబాద్,జూన్ 11** గతంలో నిషేధానికి గురైన క్యూనెట్ సంస్థ సరికొత్తగా ఇగ్నైట్ పేరుతో అవతారమెత్తిందని సీపీ సజ్జనర్ తెలిపారు. ఆ సంస్థ చేయాలనుకున్న దాదాపు రూ.5వేల కోట్ల భారీ మోసం కుట్రను భగ్నం చేసినట్లు ఆయన వెల్లడించారు. గురువారం నిర్వహించిన మీడియా సమావేశంలో సీపీ మాట్లాడారు. ఈ అంతర్జాతీయ నెట్‌వర్క్ గత 25 ఏళ్లుగా 'గోల్డ్ క్వెస్ట్', 'క్వెస్ట్ నెట్' 'క్యూనెట్'.. ప్రస్తుతం 'ఇగ్నైట్'గా పేరు మార్చుకుని అమాయకులను దోచుకుందని సీపీ వివరించారు. దేశంలో లక్షల్లో బాధితులున్నారని తెలిపారు. ఇలాంటి మోసాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మామిడిపండ్లు తిని అక్కాచె÷-లలెళ్లు చనిపోయిన ఘటనపై సీసీ సజ్జనర్ స్పందించారు. బాలికల అంతర్గత అవయవాల నమూనాలు భద్రపరచాలని ఆదేశించామని.. వైద్య నిపుణుల అభిప్రాయాలు తీసుకుంటున్నామని చెప్పారు. బాలికల మరణాలకు కారణాలు కనుగొంటామన్నారు. నారాయణగూడ పీఎస్ పరిధి విఠల్‌వాడిలో ఇద్దరు బాలికలు మృతిచెందిన విషయం తెలిసిందే.

# దేశాభివృద్ధికి విద్య, వైద్యమే బలమైన పునాది

(మొదటి పేజీ తరువాయి)

నీతి ఆయోగ్ వేదికగా కులగణన తర్వాత తెలంగాణ అభివృద్ధి నమూనాను వివరించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ డబ్బు, భూమి కంటే విద్యే సామాజిక వెనుకబాటుతనాన్ని ప్రభావితం చేస్తోందని తెలిపారు. ఈ సందర్భంగా కులసర్వే వివరాలను ప్రస్తావించారు. దేశంలో ఏ రాష్ట్ర సీఎం, అధికారులైనా వచ్చి తెలంగాణలో తాము కడుతున్న 'యంగ్ ఇండియా స్కూల్స్' చూడాలని సూచించారు. సంతోషంగా తాము దగ్గరుండి చూపిస్తామని పేర్కొన్నారు. దేశ ఆర్థికాభివృద్ధికి ఇంజిన్లుగా ఉన్న టాప్-6 నగరాల కోసం రూ.6 లక్షల కోట్లతో 'ఎం-6 టాస్క్‌ఫోర్స్' ఏర్పాటు చేయాలని పీఎంవోకు సీఎం రేవంత్‌రెడ్డి ప్రతిపాదించారు. దేశ అభివృద్ధి అంటే ప్రజల అభివృద్ధే.. విద్య, ఆరోగ్యమే దానికి బలమైన పునాది అని వ్యాఖ్యానించారు. వికసిత్ భారత్-2047 లక్ష్యం నెరవేరాలంటే ప్రతి పౌరుడికి నాణ్యమైన విద్య, మెరుగైన వైద్యం అందాలని సూచించారు. యువతకు ప్రపంచ స్థాయి నైపుణ్యాలు అందించేందుకే 'యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ' ఏర్పాటు చేశామని ప్రస్తావించారు. స్కిల్స్ యూనివర్సిటీ నిర్వహణలో ఆనంద్ మహీంద్రా, శ్రీనిరాజు వంటి కార్పొరేట్ దిగ్గజాలు భాగస్వామ్యంగా ఉన్నాయని వెల్లడించారు. టాటా గ్రూప్ సహకారంతో రూ.2,100 కోట్ల పెట్టుబడితో రాష్ట్రంలోని ఐటీఐలను ఆధునిక శిక్షణ కేంద్రాలుగా మారుస్తున్నామని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. 'తెలంగాణ రైజింగ్' విజన్- 2034 నాటికి వన్ ట్రిలియన్ డాలర్లు.. 2047 నాటికి మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థే తమ లక్ష్యమని ఉద్ఘాటించారు. హైదరాబాద్‌కు ఐఐఎం రావాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. తెలంగాణకు అంతర్జాతీయ వర్సిటీలు.. హైదరాబాద్‌లో 'యూనివర్సిటీ ఆఫ్ లండన్' ఆఫ్ షోర్ క్యాంపస్ ఏర్పాటు చేయడం తొలి విజయమని చెప్పుకొచ్చారు. ఢిల్లీ, ముంబై, కోల్‌కతా, చెన్నై, హైదరాబాద్, బెంగళూరు నగరాల అభివృద్ధికి 'ఎం-6 టాస్క్‌ఫోర్స్' ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ 6 ప్రధాన నగరాల మౌలిక వసతుల కోసం ఒక్కో నగరానికి రూ.6 లక్షల కోట్ల ప్రత్యేక నిధిని కేంద్రం ఇవ్వాలని కోరారు. రీజినల్ రింగ్ రోడ్, మెట్రోఫేజ్-2, మూసీ పునరుజ్జీవనం, ఫ్యూచర్ సిటీకి కేంద్ర ప్రభుత్వం సహకరించాలని సూచించారు. పాలమూరు - రంగారెడ్డి ఎత్తిపోతల పథకం అనుమతులు, సెమీ కండక్టర్ పరిశ్రమల ఏర్పాటుకు కేంద్రం మద్దతు ఇవ్వాలని సీఎం రేవంత్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఇదిలావుంటే సమావేశానంతరం సిఎం ప్రధాని మోడీతో ప్రత్యేకంగా భేటీ అయ్యారు. తెలంగాణకు సంబంధించి వివిధ ప్రాజెక్టుల అనుమతులపై చర్చించారు. మూసీ రివర్ ఫ్రంట్, ట్రిపుల్ ఆర్, మెట్రో రెండో దశ తదితర ప్రాజెక్టులపై చర్చించారు.

# ఖమ్మం రైతాంగానికి శాశ్వత సాగునీటి భద్రత

(మొదటి పేజీ తరువాయి)

ప్రతి ఎకరాకు సాగునీరు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని వెల్లడించారు.

భూసేకరణ, అటవీ అనుమతులు, నిధుల సమస్యలను యుద్ధ ప్రాతిపదికన పరిష్కరిస్తామని చెప్పారు. సీతారామ ప్రాజెక్టు ఖమ్మం భవిష్యత్తును మార్చే ప్రాజెక్టు అని మంత్రి తెలిపారు. పాలేరు లింక్ కెనాల్ ద్వారా కొత్త ఆయకట్టుకు సాగునీరు, పాత ఆయకట్టుకు స్థిరీకరణ చేస్తామన్నారు. మున్నేరు - పాలేరు అనుసంధానం.. ఖమ్మం, సూర్యాపేట రైతులకు వరమన్నారు. విద్యుత్ ఖర్చు లేకుండా గ్రావిటీతో నీటిని మళ్లించడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. భద్రాచలం, ఖమ్మం వరద రక్షణ పనులకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోందన్నారు. రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని.. ప్రతి ప్రాజెక్టుకు గడువులు నిర్దేశించి నిరంతరం పర్యవేక్షణ చేస్తున్నామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సమావేశానికి ఉపముఖ్యమంత్రి భట్టివిక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, వాకిటి శ్రీహరి, ఉమ్మడి ఖమ్మం జిల్లాకు చెందిన ప్రజాప్రతినిధులు హాజరయ్యారు.

# ఫ్యూచర్ సిటీని వందశాతం రద్దు చేస్తాం

(మొదటి పేజీ తరువాయి)

పాత భూములనే వారికి ఎందుకు ఇవ్వరని హరీశ్‌రావు ప్రశ్నించారు. జర్నలిస్టులకు వెంటనే ప్రత్యామ్నాయ భూములు ఇవ్వాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్ రాజ్యసభ అభ్యర్థిగా దాఖలు చేసిన పిటిషన్ తిరస్కరించడం వెనుక రాష్ట్రంలోని ఆ పార్టీ నేత హస్తం ఉందని హరీశ్ రావు ఆరోపించారు. ఆమెకు తెలంగాణ కాంగ్రెస్ పార్టీ వెన్నుపోటు పొడిచిందన్నారు. మీనాక్షి నటరాజన్‌పై కేసు ఉన్నట్లు తెలంగాణ నుంచే తమకు సమాచారం అందిందని మధ్యప్రదేశ్ బీజేపీ మంత్రే చెప్పారని హరీశ్ రావు స్పష్టం చేశారు. ఈ కేసును బీజేపీ మంత్రికి లీక్ చేసింది ఎవరని.. కాంగ్రెస్ పార్టీ అగ్రనేతలను ఆయన సూటిగా ప్రశ్నించారు. మీనాక్షి నటరాజన్ కేసును లీక్ చేసింది ఎవరనే దానిపై ప్రత్యేక దర్యాప్తు సంస్థ (సిట్), జ్యుడీషియరీ ఎంక్వైరీ వేస్తావా? అంటూ సీఎం రేవంత్ రెడ్డికి మాజీ మంత్రి హరీశ్ రావు బహిరంగ సవాల్ విసిరారు. ముఖ్యమంత్రి చెప్పిన వ్యక్తికి వర్కింగ్ ప్రెసిడెంట్ పోస్ట్ ఇవ్వలేదని విమర్శించారు. అందుకే ఆ వ్యక్తి మధ్యప్రదేశ్ మంత్రికి సమాచారం ఇచ్చారని తెలిపారు. దీని వెనుక సీఎం రేవంత్ రెడ్డి అనుచరుడు ఉన్నారని చెప్పారు. రూ. 100 కోట్లతో తన నివాసం సమీపంలో బోధి పెవిలియన్ పేరుతో సీఎం రేవంత్ రెడ్డి నివాసం నిర్మిస్తున్నారని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు ఆరోపించారు. ఈ ఇంటి నిర్మాణం కోసం పదుల సార్లు సీఎం అక్కడికి వెళ్లారని చెప్పారు. ఇనుప కంచెలకి రూ.17 కోట్లు.. రక్షణ కోసం, ఫుట్ బాల్ ఆడేందుకు రూ.10 కోట్లు కేటాయించారన్నారు. అలాగే కౌన్సిల్‌లో సీఎం ఛాంబర్ ప్రత్యేకంగా ఏర్పాటు చేస్తున్నారని మండిపడ్డారు. పని చేయని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఇన్ని క్యాంపు కార్యాలయాలు ఎందుకని హరీశ్ రావు ప్రశ్నించారు. ప్రజాధనం వృథా చేస్తున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. రూ. 7 కోట్లతో జీవో ఇచ్చి ఇప్పటికే రూ.70 కోట్ల పైన ఖర్చు చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్‌కు నగదు లేదు కానీ సీఎం సోకులకు రూ. వందల కోట్లు ఖర్చు పెడతారా?

# రైతు డిస్కం పేరుతో ఉచిత విద్యుత్‌కు మంగళం

(మొదటి పేజీ తరువాయి)

ఈ సందర్భంగా కవిత సూచించారు. రైతును రాజు చేసేందుకు తెలంగాణ రక్షణ సేన ప్రత్యేక కార్యాచరణ చేపడుతుందని వివరించారు. అన్నదాతల కష్టాలను, వారి గొంతుకను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకే నల్లగొండను వేదికగా ఎంచుకున్నట్లు టీఆర్ఎస్ చీఫ్ కవిత స్పష్టం చేశారు. ఉచిత విద్య, వైద్యం, యువతకు ఉపాధి, సామాజిక న్యాయంతో పాటు.. రైతుకు గౌరవం ఇవ్వడమే తమ పార్టీ ప్రధాన లక్ష్యమని ఆమె ప్రకటించారు. రైతు భరోసా, రుణమాఫీ అమలు చేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని కవిత ధ్వజమెత్తారు. పంట చేతికొచ్చినా రైతులకు పెట్టుబడి సాయం అందలేదని.. మృగశిర కార్తె ప్రారంభమైనా ఇప్పటివరకు రైతు భరోసా నిధులు విడుదల కాలేదని మండిపడ్డారు. పెట్టుబడుల కోసం అన్నదాతలు మళ్లీ అప్పులు, తాకట్టుల వైపు వెళ్లాల్సిన దుస్థితి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు ధాన్యం కొనుగోళ్లలో రవాణా భారాన్ని రైతులపైనే మోపడమే కాకుండా.. క్వింటాకు 6 కిలోల తరుగు పేరుతో దోపిడీ చేస్తున్నారని ఆరోపించారు. సీఎం రేవంత్ రెడ్డి ఇప్పటివరకు వ్యవసాయ శాఖపై ఒక్క సమీక్ష కూడా నిర్వహించకపోవడం.. రైతుల పట్ల ఈ ప్రభుత్వానికి ఉన్న నిర్లక్ష్యానికి నిదర్శనమన్నారు. మూడుసార్లు రైతు భరోసాను ఎగ్గొట్టారని, రుణమాఫీ కూడా పూర్తి కాలేదని.. కేవలం ఎన్నికల సమయాన్నే చూసి నిధులు విడుదల చేస్తున్నారని విమర్శించారు. రైతులు పోరాటాలు చేస్తేనే ప్రభుత్వం నిద్ర లేస్తోందని కవిత దుయ్యబట్టారు. నల్లగొండ జిల్లా ప్రాజెక్టులపై ప్రభుత్వం సవతి తల్లి ప్రేమ చూపిస్తోందని కవిత ఆరోపించారు. జిల్లాలో రిజర్వాయర్ల నిర్మాణాన్ని నిర్లక్ష్యం చేశారని.. మునుగోడు, దేవరకొండ ప్రాంతాలకు సాగునీరు అందించేందుకు తక్షణ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. అలాగే పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు ద్వారా నల్లగొండకు కూడా నీళ్లు ఇవ్వాలని కోరారు. మరోవైపు అసైన్డ్ భూములకు హక్కులు కల్పిస్తామన్న హామీ ఎటు పోయిందని ఆమె ప్రశ్నించారు. ప్రభుత్వంలో ఉన్న మంత్రులే పెద్ద ఎత్తున అసైన్డ్ భూములను కొనుగోలు చేస్తున్నారని.. ఆ భూముల రక్షణ కోసం రైతులు పోరాడాలని పిలుపునిచ్చారు. 'రైతు డిస్కం' పేరుతో ఉచిత విద్యుత్‌ను ఎత్తివేసేందుకు, విద్యుత్ పంపిణీ సంస్థలను ప్రైవేటీకరించేందుకు ప్రభుత్వం కుట్రలు చేస్తోందని హెచ్చరించారు. తెలంగాణ రక్షణ సేన అనే ఈ కొత్త పార్టీకి, ప్రజల పక్షాన నిలిచే తమ పోరాటానికి ప్రజలందరూ సలహాలు, సూచనలు అందించి మద్దతుగా నిలవాలని కవిత కోరారు. రౌండ్ టేబుల్ సమావేశంలో 10 తీర్మానాలు ఆమోదించినట్లు కవిత తెలిపారు. రైతు డిస్కం వద్దని, యూరియా యాప్ తీసేయాలని, బకాయి పడ్డ రైతు భరోసా తక్షణమే అందించాలని, కౌలు రైతులను గుర్తించి వారికి రైతు భరోసా ఇవ్వాలని, రైతు కూలీలకు రూ.12 వేలు ఇవ్వాలని, మూసీ నదిలో కాలుష్యాన్ని నివారించాలని, నిమ్మ, బత్తాయి రైతులకు అండగా నిలవాలని, పత్తి రైతుల సమస్యలు ప్రభుత్వం పట్టించుకోవాలనపి, రైతు సమస్యలపై ఉమ్మడి కార్యాచరణతో భవిష్యత్ ఉద్యమాలు చేయాలని తీర్మానించారు.

# అద్దె భవనాలకు ఇక స్వస్తి

(మొదటి పేజీ తరువాయి)

గురువారం సచివాలయంలో తన కార్యాలయంలో రెవెన్యూ, హౌసింగ్ శాఖ ఉన్నతాధికారులతో మంత్రిగారు సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో రెవిన్యూ కార్యదర్శి డి.ఎస్. లోకేష్ కుమార్, స్టాంప్స్/ రిజిస్ట్రేషన్ ఐ.జి. రాజీవ్ గాంధీ హనుమంతు, హౌసింగ్ సెక్రటరీ వి.పి. గౌతమ్ తదితరులు పాల్గొన్నారు. రాష్ట్రంలో ఎన్ని తహసీల్దార్, ఆర్డీవో, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు అ÷-దదె భవనాల్లో కొనసాగుతున్నాయి, శిథిలావస్థ, పాలనకు అనువుగా లేని భవనాలు వివరాలను సేకరించారు. ప్రభుత్వ కార్యాలయాలు అదె భవనాల్లో కొనసాగడం సరైంది కాదు. ప్రజలకు సేవలందించే కేంద్రాలు గౌరవప్రదంగా ఉండాలనే గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి ఆలోచనకు అనుగుణంగా ఈ నిర్ణయం తీసుకున్నామని మంత్రి స్పష్టం చేశారు. మొదటి దశలో అద్దె భావనాలల్లో, శిథిలావస్థలో ఉన్న 125 తహసీల్దార్ కార్యాలయాలు, 11 ఆర్డీవో కార్యాలయాలకు ఆధునిక సౌకర్యాలతో శాశ్వత భవనాలు నిర్మిస్తామని వెల్లడించారు. అలాగే అవసరమైన చోట్ల మరమ్మతులు చేపట్టడానికి నివేదికలు అందించాలని రెవెన్యూ సెక్రటరీని ఆదేశించారు. ఇందుకు అవసరమైన స్థలాలను తక్షణమే గుర్తించి నిర్మాణ పనులు వీలైనత త్వరితగతిన ప్రారంభించేలా కార్యాచరణ రూపొందించాలని అధికారులను ఆదేశించారు.

రాష్ట్రవ్యాప్తంగా అన్ని భవనాలు ఒకే నమూనాలో, ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా డిజైన్ చేయనున్నట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు, ఏర్పడిన తర్వాత కూడా రెవెన్యూ కార్యాలయాలు ప్రజలకు సౌకర్యవంతంగా లేకపోవడంతోపాటు చాలా వరకు అ÷-దదె భవనాలలోనే కొనసాగుతున్నాయని అన్నారు. గత ప్రభుత్వం ముందుచూపు లేకుండా, ప్రణాళికాబద్ధత లేకుండా మండలాల పునర్విభజన చేపట్టిందని, కొన్ని మండలాలు రెండు మూడు జిల్లాల పరిధిలోకి వచ్చే విధంగా రూపొందించిందని మంత్రి విమర్శించారు. అనేక కార్యాలయాల్లో కనీస వసతులు లేకపోవడం, సిబ్బంది కొరత తీవ్రంగా ఉండడం వల్ల ప్రజలు ఇబ్బందులు పడ్డారని పేర్కొన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కొత్త మండలాలకు అవసరమైన పోస్టులు మంజూరు చేసి పరిపాలనను బలోపేతం చేశామని తెలిపారు. స్టాంప్స్ / రిజిస్ట్రేషన్ శాఖలో అత్యాధునిక వసతులతో ఇప్పటికే సమీకృత భవనాల నిర్మాణానికి శ్రీకారం చుట్టామని మంత్రి తెలిపారు. ఔటర్ రింగ్ రోడ్ పరిధిలోని హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్-మల్కాజిగిరి, సంగారెడ్డి జిల్లాల్లోని 39 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను 12 క్లస్టర్లుగా విభజించి సమీకృత భవనాలు నిర్మిస్తున్నామని చెప్పారు.ఇప్పటికే గచ్చిబౌలి, మేడ్చల్-మల్కాజిగిరి, పఠాన్ చెరువు, కోహెడ లలో భవనాలకు శంకుస్థాపన చేసుకొని పనులు కూడా ప్రారంభించుకున్నామని తెలిపారు. జిల్లా నియోజక వర్గ కేంద్రాలల్లో ఉన్న సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలకు సంబంధించి డాక్యుమెంట్ రిజిస్ట్రేషన్ సంఖ్యకు అనుగుణంగా భవనాలు నిర్మిస్తామని వెల్లడించారు.

TGTEL/25/A1132
జనంవార్త
ప్రతి అక్షరం.. జనం కోసం..

# ఘనంగా డాక్టర్ అంబేద్కర్ విగ్రహ ప్రతిష్ట మహోత్సవం

### పాల్గొన్న ఈటెల, హనుమంతరావు, వజ్రెష్ యాదవ్.





**కీసర,జూన్11(జనం వార్త)** కీసర డివిజన్ పరిధిలోని యాదగిరిపల్లి చౌరస్తాలో ఏర్పాటు చేసిన డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంపీ ఈటెల రాజేందర్, ప్రభుత్వ సలహాదారులు వి. హనుమంతరావు, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తోటకూర వజ్రెష్ యాదవ్ లు ముఖ్య అతిథులుగా హాజరై డాక్టర్ అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ దేశానికి అందించిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. సామాజిక న్యాయం, సమానత్వం, విద్యాభివృద్ధి కోసం అంబేద్కర్ చేసిన కృషి ప్రతి ఒక్కరికీ ఆదర్శమని పేర్కొన్నారు. యువత అంబేద్కర్ ఆశయాలను ఆచరణలో పెట్టి సమాజ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి, జ్ఞానమాల వ్యవస్థాపక అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, అంబేద్కర్ యువజన సంఘం నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న మాజీ ఎంపీ రంజిత్ రెడ్డి



**నాగారం,జూన్ 11 (జనం వార్త)** హేమాద్రి వెంకటేశ్వరస్వామిని మాజీ ఎంపీ రంజిత్ రెడ్డి గురువారం దర్శించుకున్నారు. స్వామివారి దయతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని మాజీ ఎంపీ వెంకటేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ వేదపండితులు మాజీ ఎంపీ రంజిత్ రెడ్డిని ఆశీర్వదించి స్వామివారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు కందాడి అంజిరెడ్డి, ఆలయ చైర్మన్ కందాడి హనుమంతరెడ్డి, నాగారం డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముప్పు శ్రీనివాస్ రెడ్డి, గోదుమకుంట మాజీ ఎంపీటీసీ మంచాల కిరణ్ జ్యోతి ప్రవీణ్, మాజీ సర్పంచులు వేల్పుల శ్రీనివాస్, ఆండాలు మల్లేశ్, రాంపల్లి మాజీ ఉపసర్పంచ్ మైపాల్ రెడ్డి,పురుషోత్తం రెడ్డి, గోక బాలస్వామి, కందాడి శివరాం రెడ్డి చీర శేఖర్,పంగ సంతోష్ ,తదితరులు పాల్గొన్నారు.

# ముగ్గురు మంత్రులుంటే ఒక్కరు కూడా స్పందిస్తలేరు



**ఖమ్మం:** ఖమ్మంలో ఒక 12 ఏళ్ల బాలికపై తండ్రి వయసున్న వ్యక్తి అఘాయిత్యానికి పాల్పడడం అత్యంత దారుణమని మాజీ మంత్రి, ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి మండిపడ్డారు. ఈ విషయమై ఆమె మీడియాతో మాట్లాడుతూ.. ఆ బాలిక పురుషులైన డాక్టర్లను కూడా దగ్గరికి రానివ్వడం లేదని వైద్యులు చెప్తున్నారంటే, ఆ బాలిక ఎంత భయపడిందో అర్థం చేసుకో వచ్చన్నారు. మగవాళ్లెవరైనా హెచ్‌వోడీస్ కానీ, ఆర్ ఎంవోలు కానీ ,డాక్టర్లు కానీ వస్తే బాలిక భయభ్రాంతులకు లోనవుతుంది. అంటే అంత ఘోరంగా ఆ చిన్న అమ్మాయిని చిత్రహింసలు పెట్టారని అర్థమవుతుందన్నారు. ప్రభుత్వం ఈ ఘటనపై ఎందుకు స్పందిస్తలేదని అడిగారు. ఈ రోజు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ హయాంలో మహిళలకు రక్షణ కరువైపోయిందన్నారు. ఇప్పుడున్న పరిస్థితి చూస్తే ఆడపిల్లలను ఈ ప్రభుత్వం పట్టించుకున్నట్టు అనిపిస్తలేదన్నారు. ఖమ్మం జిల్లాలో ముగ్గురు మంత్రులున్నా ఒక్కరు కూడా స్పందించడం లేదు. ఆ పక్కనే ఉన్న వరంగల్‌లో ఉన్న ఇద్దరు మహిళా మంత్రులు కూడా స్పందిచలేరని మండిపడ్డారు, ఒక బాలికకు ఇలా జరిగితే.. కాంగ్రెస్ ప్రభుత్వంలోని మహిళా మంత్రులు ఒక్కరు కూడా ఎందుకు స్పందించడం లేదు.? ప్రభుత్వం వెంటనే స్పందించి, ఫాస్ట్ ట్రాక్ కోర్టు ఏర్పాటు చేసి, దీనికి కారణమైన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.

# గంజా డాన్ నీతూబాయి - మళ్లీ తప్పించుకుంది



**హైదరాబాద్ :**ఒకే ఒక్క మహిళ తెలంగాణ ఈగల్, పోలీ సులు, ఎక్సైజ్ శాఖ వారిని ముప్పుతిప్పలు పెడు తోంది. ఐటీ కారిడార్ ప్రాంతంలోని సాఫ్ట్‌వేర్ ఉద్యోగులే లక్ష్యంగా రహస్యంగా గంజాయి విక్ర యాలను సాగిస్తూ రోజూ రూ.లక్షల్లో అక్ర మంగా సంపాదిస్తోంది. పోలీసులకు చిక్క కుండా దాదాపు ఏడాదికి పైగా అజ్ఞాతంలో ఉం టూ అనుచరులతో కలిసి నిత్యం పదుల సం ఖ్యలో యువకులకు గంజాయి విక్రయిస్తున్న ఆమె మరోసారి తప్పించుకుంది. ఈమె నివాసం దగ్గర స్పెషల్ ఆపరేషన్ నిర్వహించిన తెల ంగాణ ఈగల్ టీం, గంజాయి కొనుగోలు చేసే ందుకు వచ్చిన 47 మందిని అదుపులోకి తీసు కుని వాచారిస్తోంది. ఆమె నివాసంలో రూ. 2.60 లక్షల నగదును స్వాధీనం చేసుకున్నట్లు బుధవారం ఓ ప్రకటనలో ఈగల్ బృందం తెలిపింది. పరారీలో ఉంటూ దందా : హైదరాబాద్ నగరంలోని దూల్‌పేట ప్రాంతానికి చెందిన కాలాపతి నీతూబాయి(48) నానక ్రాంగూడలోని లోథాబస్తీని అడ్డాగా చేసుకుని గంజాయి విక్రయిస్తోంది. స్థానికంగా ఉన్న ఓ కిరాణదుకాణాన్ని ఏర్పాటు చేసి 10 సంవత్సరాలుగా కుటుంబసభ్యులతో కలిసి పెద్ద ఎత్తున గంజాయి విక్రయాలను సాగిస్తోంది. ఆమెపై ఉన్న కేసులు చూస్తే ఎవరైనా అవాక్కవాల్సిందే. 2017 నుంచి 2024 వరకు నీతూబాయిపై 20 కేసులు నమోదయ్యాయి. 2023లో అరెస్టయినప్పుడు ఆమెకు సంబంధించిన 16 బ్యాంకు అకౌంట్లలో రూ.1.53 కోట్ల నగదు లభ్యమైంది. గంజాయి అమ్మకం ద్వారా రూ.2 కోట్ల స్థిరాస్తులను సమకూర్చుకున్నట్లుగా తెలుసుకున్న పోలీసులు ఎన్‌డీపీఎస్ చట్టం కింద వాటిని స్వాధీనం చేసు కున్నారు. చాకచక్యంగా పరైరన నీతూబాయి : చివరిసారిగా 2024 మార్చి నెలలో ఈగల్ పోలీసులు చేపట్టిన ఆపరేషన్‌కు చిక్కి అరెస్ట య్యింది. ఆమె వద్ద నుంచి రూ.34.40 లక్షల నగదును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు పీడీ యాక్ట్ ప్రయోగించి ఆమెను జైలుకు పంపారు. బయటకొచ్చి ఏడాది కాలంగా అజ్ఞాతంలో ఉంటూ ఆమె గంజాయిని విక్రయిస్తున్నట్లు తేలింది. కుటుంబ సభ్యులు హైదరాబాద్ నగరవ్యాప్తంగా విక్రయాలను సాగిస్తున్నారు. ఈ దందాపై సమాచారం అందుకున్న పోలీసులు నానక్‌రామ్ గూడలోని ఆమె నివాసంపై ఈగల్ ఫోర్స్ బృందాలు ఆకస్మికంగా దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా గంజాయి కొనుగోలు చేసేందుకు వచ్చిన 47 మందిని అదుపులోకి తీసుకున్నారు. ఈగల్ రాకను ముందే పసిగట్టిన నీతూబాయి అక్కడి నుంచి చాకచక్యంగా తప్పించుకుంది. గంజాయి కొనేందుకు వచ్చిన 47 మందిని పోలీసులు విచారిస్తున్నారు. నీతూబాయి మొదటి నుంచి పోలీసులకు కొరకరాని కొయ్యగా మారింది. ఎన్ని ప్రయత్నాలు చేసినా తప్పించుకుంటూ పోలీసులకు సవాల్ విసిరింది. అందుకే 2023లో ఆమెను అరెస్ట్ చేసినప్పుడు పోలీసులు పెద్ద ఆపరేషన్ చేపట్టాల్సి వచ్చింది. అతికష్టం మీద ఆమెను అరెస్ట్ చేసి జైలుకు పంపినా, తన ప్రవర్తన మార్చుకోలేదు. మళ్లీ అదే బిజినెస్ చేస్తూ తప్పించుకు తిరుగుతోంది. మరోవైపు ఈగల్ బృందం త్వరలోనే అరెస్ట్ చేయాలని ఆమెపై ప్రత్యేక నిఘా పెట్టింది. రెచ్చిపోతున్న గంజాయి ముఠాలు : పోలీసులు డ్రగ్స్ కట్టడికి ఎన్ని చర్యలు చేపట్టినప్పటికీ డ్రగ్స్ పెడ్లర్లు మాత్రం తగ్గడం లేదు. గుట్టుగా నగరానికి గంజాయి తేవడం యువతే టార్గెట్‌గా చేసుకుని విక్రయించడం సాధారణమైపోయింది. అంతర్జాతీయ హైడ్రోఫోనిక్ గంజాయి గ్యాంగ్‌ను ఇటీవల ఈగల్ ఫోర్స్ పోలీసులు పట్టుకున్నారు. వారి నుంచి సుమారు రూ.12కోట్ల విలువైన భారీ స్థాయిలో గంజాయిని స్వాధీనం చేసుకున్నారు.

# పాలు తాగితే 3 రోజులు ఆస్పత్రి పాలయ్యాను



**హైదరాబాద్ :**దేశంలో మామిడికాయ తినాలంటే భయపడే పరిస్థితి నెలకొందని కేంద్ర హోం సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అవేదన వ్యక్తం చేశారు. కరీంనగర్? జిల్లా జమ్మికుంట కృషి విజ్ఞాన కేంద్రంలో కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో ప్రకృతి వ్యవసాయంపై రైతు సమ్మేళనం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి కేంద్రమంత్రి బండి సంజయ్ హాజరయ్యారు. ప్రధాని నరేంద్ర మోదీయే నాకు స్ఫూర్తి : రైతు సమ్మేళనంలో బండి సంజయ్ మాట్లాడుతూ, హైదరాబాద్ నగ రంలో పాలు తాగి మూడు రోజులు ఆసుపత్రి పాలయ్యానని తెలిపారు. 20 సంవత్సరాల్లో ఎప్పుడూ తనకు జ్వరం రాలేదని, షుగర్, బీపీ లేదని గుర్తు చేసుకున్నారు. ప్రధాన మంత్రి నరే ంద్ర మోదీయే తనకు స్ఫూర్తి ని తెలియ ఓజేశారు.రైతులు ప్రకృతి వ్యవసాయం చేయాలి : ప్రస్తుతం భూమి అంతా కెమికల్స్‌తో నిండిపోయిందని బండి సంజయ్ ఆవేదన వ్యక్తం చేశారు. రోగానికి కారకులం మనమేనని, నివారించగలిగేది మనమేనని అన్నారు. ప్రకృతి వ్యవసాయం దిశగా రైతులను ప్రోత్సహించేందుకు కేంద్ర ప్రభుత్వం బడ్జెట్‌లో రూ. 2,400 కోట్లు కేటాయించిందని గుర్తు చేశారు. ప్రకృతి వ్యవసాయం చేస్తే రెండు, మూడు సంవత్సరాలు లాభాలు రాక పోయినా, ఆ తరువాత రైతన్నలు కోటీశ్వరుల వుతారని స్పష్టం చేశారు. ఆర్గానిక్ ఉత్పత్తులను కొనేందుకు ప్రజలు ఆసక్తి చూపుతున్నారని, అన్నదాతలు ఇది గమనించి ప్రకృతి వ్యవసాయం చేయాలని సూచించారు. యూరియా దిగుమతి చేసుకో వడం బాధాకరం : ముందుగా సేంద్రీయ సాగు చేసే రైతులు కోటీశ్వరులు కావొచ్చని, బడ్జెట్ లో రూ.2 లక్షల కోట్లు యూరియాకు ఖర్చు చేస్తున్నామని బండి సంజయ్? తెలిపారు. రూ.1.20 లక్షల కోట్ల సొమ్ము విదేశాలకు పంపి యూరియా దిగుమతి చేసుకోవడం బాధాకరమని అన్నారు. రాబోయే రెండు సంవత్సరాల్లో కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో 25,000 మంది అన్నదాతలను ప్రకృతి వ్యవసాయంవైపు మళ్లించేలా చర్యలు తీసుకుం టామని హామీ ఇచ్చారు. అందుకే మేక్ ఇన్ ఇండియా : ప్రకృతి వ్యవసాయంతో వచ్చిన పంటకు మద్దతు ధర ఇచ్చేలా చూస్తామని రైతులకు బండి భరోసా ఇచ్చారు. మన దేశ సొమ్మును విదేశాలకు పంపి బంగారం, ఆయిల్, ఎలక్ట్రానిక్ వస్తువులను కొంటున్నామని అన్నారు. అందుకే మేక్ ఇన్ ఇండియాతో స్వదేశీ ఉత్పత్తులను నరేంద్ర మోదీ ప్రభుత్వం ప్రోత్సహిస్తోందని వెల్లడించారు. "ప్రకృతి వ్యవసాయానికి కేంద్రం రూ.4 వేల ప్రోత్సాహకం ఇస్తుంది. ప్రకృతి వ్యవసాయం చేసి సెల్ఫీ పంపిన రైతులను సన్మానిస్తా. జాతీయ కృషి యోజనకు కేంద్రం రూ.2400 కోట్లు కేటాయించింది. ప్రకృతి వ్యవసాయానికి ఎకరానికి రూ.4 వేల ప్రోత్సాహం ఇస్తోంది. కోటి మంది లక్ష్యంగా 30 వేల క్లస్టర్లు 30 లక్షల మంది రైతులకు శిక్షణ"

# ఐటీ ఉద్యోగులే లక్ష్యంగా గంజాయి విక్రయం



**హైదరాబాద్, జూన్ 11:**

గచ్చిబౌలి పోలీస్‌స్టేషన్ పరిధిలో గంజాయి అమ్ముతున్న ఓ వ్యక్తిని శేరిలింగంపల్లి ఎస్ఓటీ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. గోపనపల్లిలోని ఓ సాఫ్ట్‌వేర్ కంపెనీ గేటు ముందు అనుమానాస్పదంగా తిరుగుతున్న వ్యక్తిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. తనిఖీ చేయగా.. అతడి వద్ద ఉన్న బ్యాగులో గంజాయిని గుర్తించారు. నిందితుడి వద్ద నుంచి కేజీన్నర గంజాయిని, మొబైల్ ఫోన్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. నిందితుడు ఒరిస్సా రాష్ట్రానికి చెందిన బికాశ్ బైక్‌గా గుర్తించారు. బికాశ్.. గోపనపల్లిలో ఉంటూ సెక్యూరిటీ గార్డ్‌గా పనిచేస్తూ గంజాయిని విక్రయిస్తున్నట్లు విచారణలో బయటపడింది. తరచూ ఒరిస్సా నుంచి గంజాయిని తెచ్చి ఐటీ ఉద్యోగులకు విక్రయిస్తున్నట్లు సమాచారం. స్వాధీనం చేసుకున్న గంజాయిని, నిందితుడిని గచ్చిబౌలి పోలీసులకు అప్పగించినట్లు శేరిలింగంపల్లి ఎస్ఓటీ పోలీసులు తెలిపారు. ఈ ఘటనపై గచ్చిబౌలి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# ఉద్యోగ నియామకాలపై రాజీనామాకు సిద్ధం




**హైదరాబాద్ :** రెండున్నర సంవత్సరాల కాంగ్రెస్ పాలనలో అన్ని అబద్దాలతో కాలం గడిపారని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ విమర్శించారు. గడిచిన రెండేళ్లలో ఉద్యోగ నియమకాల పై ముఖ్యమంత్రికి సవాలు విసిరారు. తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు డి సుధీర్ రెడ్డి, మాదవరం కృష్ణారావు, కేపీ వివేకానంద, ఎమ్మెల్సీ రాజుతో కలసి మీడియా సమావేశంలో మాట్లాడారు. గత ఎన్నికల్లో ప్రతి ఏటా 2 లక్షల ఉద్యోగాలు ఇస్తామని రాహుల్ గాంధీతో పాటు కాంగ్రెస్ నాయకులందరూ నిరుద్యోగులకు హామీ ఇచ్చారని, నేటికి కేవలం 12 వేల 600 ఉద్యోగాలు మాత్రమే ఇచ్చారని తెలిపారు. బీఆర్ఎస్ హయాం లోనే ఇచ్చిన నోటిఫికేషన్లను మాత్రమే భర్తీ చేశారని ఆరోపించారు. 60 వేల ఉద్యోగాలు ఇచ్చినట్లు రుజువు చేస్తే ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ పదవులకు రాజీనామా చేస్తామని, దమ్ముంటే మీరు రాజీనామా చేయాలని ముఖ్యమంత్రికి డిమాండ్ చేశారు. ఫార్మా కంపెనీలతో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా బీఆర్ఎస్ హయాంలో కేసీఆర్ నగరానికి దూరంగా ఫార్మాసిటీ కోసం స్థలాన్ని ఎంపిక చేశారని ఆరోపించారు. కేసీఆర్ ఆనవాళ్లు కనిపించకుండా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫార్మాసిటీ స్థలంలో ఫ్యూచర్ సిటీ నిర్మాణానికి పూనుకున్నారని వెల్లడించారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో సెక్రటేరియట్, కమాండ్ కంట్రోల్ రూం , కేబుల్ బ్రిడ్జితో పాటు అనేక నిర్మాణ పనులను కేసీఆర్ చేపట్టారని గుర్తు చేశారు.

# నిరుద్యోగులను వంచించడమే.. 5 వేల ఉద్యోగాలతో నోటిఫికేషన్ విడుదలపై హరీశ్ రావు



**హైదరాబాద్:** పోలీసు ఉద్యోగాల కోసం సన్నద్ధమవుతున్న నిరుద్యోగ యువత, ఈరోజు హైదరాబాద్‌లో మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు కలిసి.. నోటిఫికేషన్ల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అన్యాయంపై వినతి పత్రం సమర్పించారు. నిరుద్యోగుల ఆవేదనను సావధానంగా విన్న హరీశ్ రావు , కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న మోసాలపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ.. నిరుద్యోగుల పక్షాన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన ఓ ప్రెస్ మీట్ విడుదల చేశారు. తాము అధికారంలోకి వస్తే ఏటా 2 లక్షల ఉద్యోగాలు ఇస్తామని గొప్పలు చెప్పిన కాంగ్రెస్, రెండున్నరేళ్లు గడుస్తున్నా కనీసం 20 వేల ఉద్యోగాలు కూడా ఇవ్వలేకపోయిందని హరీశ్ రావు మండిపడ్డారు. బీఆర్ఎస్ హయాంలో ఒకేసారి 16 వేలు, 17 వేల చొప్పున భారీగా నోటిఫికేషన్లు పోలీస్ శాఖలో ఇచ్చామని, కేవలం పోలీస్ శాఖ లోనే దాదాపు 48 వేల పోస్టులు భర్తీ చేసామని ఆయన గుర్తుచేశారు. రాష్ట్రంలో 19,000 పోలీసు పోస్టులు ఖాళీగా ఉన్నాయని స్వయంగా ముఖ్యమంత్రి, డీజీపీ చెబుతుంటే.. కేవలం 5 వేల ఉద్యోగాలతోనే నోటిఫికేషన్ ఇస్తామనడం నిరుద్యోగులను వంచించడమేనని హరీశ్ రావు విమర్శించారు. తక్షణమే మొత్తం 19 వేల ఖాళీల భర్తీకి ఒకేసారి నోటిఫికేషన్ ఇవ్వాలని హరీశ్ రావు డిమాండ్ చేశారు. గ్రామీణ యువతకు తీవ్ర అన్యాయం. కేవలం 5 వేల పోస్టులకే నోటిఫికేషన్ ఇస్తే, అందులో 2 వేల పోస్టులు హైదరాబాద్ పరిధిలోకే వెళ్లిపోతాయని.. మిగిలిన పోస్టుల్లో గ్రామీణ ప్రాంతాలకు, రిజర్వేషన్ల ప్రకారం ఒక్కో కులానికి ఒక్క పోస్టు కూడా దక్కదని, దీనివల్ల గ్రామీణ యువతకు తీవ్ర అన్యాయం జరుగుతుందని ప్రభుత్వాన్ని హరీశ్ రావు హెచ్చరించారు. ఈ రెండున్నర సంవత్సరాలుగా నోటిఫికేషన్లు లేక లక్షలాది మంది యువత వయోపరిమితి దాటిపోయి అర్హత కోల్పోతున్నారని హరీశ్ రావు ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం కుదించిన ఏజ్ లిమిట్ ను వెంటనే రద్దు చేసి, బీఆర్ఎస్ హయాంలో ఉన్నట్లుగానే కానిస్టేబుల్ కు 36 ఏళ్లు, ఎస్సైకి 38 ఏళ్ల గరిష్ట వయోపరిమితిని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ఈవెంట్స్ లో కూడా కాంగ్రెస్ ప్రభుత్వం నిబంధనలు కఠినతరం చేయడం పట్ల హరీశ్ రావు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. లాంగ్ జంప్, షాట్ పుట్ లలో దూరం పెంచి మూడింటికి మూడు క్వాలిఫై కావాలనడం అన్యాయమన్నా రు. వెంటనే పాత విధానాన్నే కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఎన్నికల మేనిఫెస్టోలో జాబ్ అప్లికేషన్లకు ఫీజు ఉండదని హామీ ఇచ్చిన కాంగ్రెస్.. ఇప్పుడు వేల రూపాయలు ఫీజుల రూపంలో వసూలు చేస్తూ నిరుద్యోగుల నడ్డి విరుస్తోందని దుయ్యబట్టారు. మేనిఫెస్టోలో చెప్పినట్లుగానే తక్షణం అప్లికేషన్ ఫీజు లేకుండా స్వీకరించాలని డిమాండ్ చేశారు. దిల్ సుఖ్ నగర్, అశోక్ నగర్ లాంటి ప్రాంతాల్లో వేలాది మంది అభ్యర్థులగత బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఐదు ఈవెంట్లలో మూడింటికి అర్హత సాధిస్తే సరిపోయేదని, కానీ ఇప్పుడు సగత బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఐదు ఈవెంట్లలో మూడింటికి అర్హత సాధిస్తే సరిపోయేదని, కానీ ఇప్పుడున్నద్ధమవుతున్నా ఈవెంట్స్ ప్రాక్టీస్ కోసం సరైన గ్రౌండ్స్ లేవని, వారికి ప్రతిరోజూ కొంత సమయం పాటు సమీపంలోని పోలీసు లేదా ఇతర గ్రౌండ్స్ కేటాయించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. నిరుద్యోగుల న్యాయమైన డిమాండ్ల సాధన కోసం బీఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, 19 వేల పోస్టులతోపాటు మేనిఫెస్టోలో చెప్పిన 2 లక్షల ఉద్యోగాలకు నోటిఫికేషన్లు సాధించేదాకా బీఆ ర్ఎస్ ప్రభుత్వంపై పోరాటం చేస్తామని హరీశ్ రావు నిరుద్యోగ యువతకు భరోసా ఇచ్చారు.

TGTEL/25/A1132
జనంవార్త
ప్రతి అక్షరం.. జనం కోసం..

# జగన్, షర్మిల.. శవ రాజకీయాలు మానుకోవాలి



**విజయవాడ, జూన్ 11:** జగన్, షర్మిల శవ రాజకీయాలు మానుకోవాలని బీజేపీ ఏపీ చీఫ్ పీవీఎన్ మాధవ్ ధ్వజమెత్తారు. విజయవాడలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఏపీలో ఎన్డీఏ ప్రభుత్వం చేసిన అభివృద్ధిని ప్రజల్లోకి బలంగా తీసుకువెళ్లేందుకు విస్తృతమైన కార్యాచరణను సిద్ధం చేసినట్లు వెల్లడించారు. రేపు తిరుపతి వేదికగా జరగబోయే భారీ ఎన్డీఏ సభలో ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి, బీజేపీ అగ్రనేతలు పాల్గొని కూటమి భవిష్యత్తు ప్రణాళికను వివరించనున్నారని తెలిపారు. 12 ఏళ్ల మోదీ పాలనలో దేశం సాధించిన ప్రగతిని, ఏపీలో జరుగుతున్న అభివృద్ధిని ప్రతి ఇంటికీ తీసుకెళ్తామని, 2047 నాటికి 'వికసిత్ భారత్, వికసిత్ ఏపీ' లక్ష్యంగా తాము ముందుకు సాగుతున్నామని స్పష్టం చేశారు.ఇటీవల విశాఖ స్టీల్ ప్లాంట్ ఐరన్ ఓర్ ప్రమాదంలో కార్మికులు మరణించడం అత్యంత బాధాకరమని పీవీఎన్ మాధవ్ అన్నారు. జగన్ అక్కడకు వెళ్లి మొసలి కన్నీరు కారుస్తున్నారని మండిపడ్డారు. శవాలను అడ్డం పెట్టుకుని జగన్ రాజకీయం చేయడం మానుకోవాలని హితవుపలికారు. విశాఖ స్టీల్ ప్లాంట్‌కు కేంద్ర ప్రభుత్వం నిధులు కేటాయించి, అది ప్రైవేటు పరం కాకుండా ఆపింది తామేనని స్పష్టం చేశారు. 'స్టీల్ ప్లాంట్ ప్రైవేటు పరం కాకుండా నేనే అనిజగన్ చెప్పుకుంటారు? ప్రశ్నించారు.

# మంత్రి నారా లోకేష్ ఓఎస్డీకి రెండు గోల్డ్ మెడల్స్.. ఎవరీ డాక్టర్ కసిరెడ్డి వరప్రసాద్!

ఏపీ మంత్రి నారా లోకేష్ ఓఎస్డీ డాక్టర్ కసిరెడ్డి వరప్రసాద్ రెండు గోల్డ్ మెడల్స్ అందుకున్నారు. తిరుపతి ఎస్వీ యూనివర్శిటీలో నిర్వహించిన స్నాతకోత్సవంలో గవర్నర్ అబ్దుల్ నజీర్ చేతుల మీదుగా ఈ మెడల్స్ అందుకున్నారు. వరప్రసాద్ పట్టణ ప్రాంతాల్లో రోడ్లు, నీటికి సంబంధించి అవసరమైన నిధులు ఎలా సమకూర్చుకోవాలో వివరిస్తూ ఓ పేపర్ ప్రజంటేషన్ సమర్పించారు. నిధుల సేకరణకు సంబంధించి మున్సిపల్ బాండ్లు ఎలా ఉపయోగించుకోవాలో ప్రజంటేషన్‌లో తెలియజేశారు. వరప్రసాద్ మున్సిపల్ బాండ్ల విధానలో మార్పులు చేస్తే ప్రభుత్వానికి, ప్రజలకు ప్రయోజనం ఉంటుందని ప్రజంటేషన్ పేపర్‌లో ప్రతిపాదించారు. ఈ పేపర్ ప్రజంటేషన్‌కు సంబంధించి 2023-24కి గాను డాక్టర్ మన్మోహన్ సింగ్ గోల్డ్‌మెడల్, ప్రొఫెసర్ డీఎల్ నారాయణ మెమోరియల్ పీహెచ్‌డీ గోల్డ్ మెడల్‌లు దక్కాయి.కసిరెడ్డి




వరప్రసాద్ తిరుపతి ఎస్వీ యూనివర్సిటీ నుంచి ఆర్థికశాస్త్రంలో పీహెచ్‌డీ అందుకున్నారు. 2024లో శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీ నుంచి అర్బన్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ ఫైనాన్సింగ్‌పై ప్రొఫ్రష్ట.ణ పూర్తి చేశారు. అంతేకాదు గతేడాది 2025 లాసెట్ ఫలితాల్లో అదరగొట్టారు.. ఆయనకు మంచి ర్యాంక్ దక్కింది. మొత్తం 20,826 మంది లాసెట్ రాస్తే.. కసిరెడ్డి వరప్రసాద్‌కు 147వ ర్యాంక్ వచ్చింది. 2022లో లాసెట్ నాదీలో కసిరెడ్డి వరప్రసాద్‌కు 2వ ర్యాంక్ వచ్చింది. కసిరెడ్డి వరప్రసాద్ మంత్రి లోకేష్ దగ్గర ఓఎస్డీగా పనిచేస్తున్నారు. తిరుపతి ఎస్వీ యూనివర్శిటీలో గత ఆరేళ్లుగా స్నాతకోత్సవాలు 63 నుంచి 68 వరకు ఆగిపోయాయి. అన్ని కలిపి ఒకేసారి యూనివర్శిటీ ఆవరణలోని శ్రీనివాస ఆడిటోరియంలో నిర్వహించారు. గవర్నర్, యూనివర్శిటీ ఛాన్సలర్ అబ్దుల్ నజీర్ ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. విద్యార్థులకు పట్టాలు, పతకాలు అందజేశారు. విద్యార్థులు పట్టుదలతో కష్టపడితే జీవతంలో ఉన్నత శిఖరాలను చేరుకుంటారన్నారు గవర్నర్ అబ్దుల్ నజీర్. కష్టపడి సాధించుకున్న డిగ్రీని అందుకోవడంలో ఉన్న ఆనందం వెలకట్టలేనిదన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఎస్వీ యూనివర్శిటీ పూర్వ విద్యార్థి కావడం గర్వకారణమన్నారు ఎస్వీ యూనివర్శిటీ వీసి నరసింగరావు. ఎస్వీయూ ప్రస్తుతం డ్రోన్, క్వాంటమ్ టెక్నాలజీపై ఫోకస్ పెట్టిందన్నారు. జాతీయస్థాయిలో యూనివర్సిటీ ర్యాంకును ఉన్నత స్థానానికి తీసుకెళ్లేందుకు తమవంతుగా కృషి చేస్తున్నామన్నారు.

# మద్యం స్కామ్‌లో కీలక సూత్రధారి రాజ్ కెసిరెడ్డి అరెస్ట్

: ఏపీ మద్యం స్కామ్‌లో కీలక సూత్రధారి రాజ్‌కెసిరెడ్డిని ఈడీ అధికారులు అరెస్ట్ చేశారు. లిక్కర్ స్కామ్‌కు సంబంధించి తెలుగు రాష్ట్రాల్లో మరోసారి ఈడీ అధికారులు సోదాలు చేపట్టారు. ఈ కేసులో కీలక సూత్రధారి రాజ్ కెసిరెడ్డి ఇళ్లతోపాటు హైదరాబాద్‌లోని 10 ప్రాంతాల్లో ఉదయం నుంచి తనిఖీలు నిర్వహించింది.కీలక సూత్రదారి అరెస్ట్: ఏపీ బేవరేజెస్ కార్పొరేషన్ ఎండీ వాసుదేవరెడ్డి, ఆయన బంధువు నరసింహారెడ్డి ఇల్లు, కార్యాలయాల్లోనూ దాడులు చేసింది. మాజీ మంత్రి కారుమూరి నాగేశ్వరరావు ఇళ్లు, కార్యాలయాల్లో ఈడీ సోదాలు జరిపింది. ఏపీ మద్యం కుంభకోణంలో రూ.వేల కోట్లు చేతులు మారాయన్న ఆరోపణలు ఉన్నాయి. హవాలా, మనీలాండరింగ్ ద్వారా నిధులు తరలించినట్లు ఈడీ కూడా గుర్తించింది. ఈ క్రమంలో రాజ్‌కెసిరెడ్డిని ఈడీ అరెస్ట్ చేసింది.వైఎస్సార్సీపీ ప్రభుత్వ హయాంలో జరిగిన రూ.వేల కోట్ల విలువైన మద్యం కుంభకోణంలో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) రంగంలోకి దిగింది. ప్రాథమిక విచారణ జరిపిన ఈడీ అధికారులు మనీ లాండరింగ్



నిరోధక చట్టం(పీఎంఎల్ఏ) కింద అభియోగాలు మోపి, తాజాగా ఎన్‌ఫోర్స్‌మెంట్ కేస్ ఇన్ఫర్మేషన్ రిపోర్టు (ఈసీఐఆర్) నమోదు చేసి ఈ నేపథ్యంలో దర్యాప్తు ప్రారంభించారు. కేసులో 33 మందిని నిందితులుగా చేర్చారు.నిందితులు: వైఎస్సార్సీపీ ప్రభుత్వ పెద్దల తరపున మద్యం కుంభకోణంలో అన్నీ తానై వ్యవహరించిన రాజ్ కెసిరెడ్డితో పాటు వైఎస్సార్సీపీ ఎంపీ పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి, ఆ పార్టీ మాజీ నేత విజయసాయిరెడ్డి, జగన్ ముఖ్యమంత్రిగా ఉన్నంత కాలం సీఎంవో కార్యదర్శిగా పనిచేసిన విశ్రాంత ఐఏఎస్ అధికారి ధనుంజయరెడ్డి, జగన్ ఓఎస్డీ కృష్ణమోహన్‌రెడ్డి, భారతి సిమెంట్స్ పూర్తికాలపు డైరెక్టర్ గోవిందప్ప బాలాజీలతో పాటు ఏపీఎస్‌బీసీఎల్ పూర్వపు ఎండీ డి.వాసుదేవరెడ్డి, ఏపీఎస్‌బీసీఎల్ ప్రత్యేకాధికారి సత్యప్రసాద్, ఎస్‌పీవై ఆగ్రో ఇండస్ట్రీస్ పూర్వపు డైరెక్టర్ సజ్జల శ్రీధర్‌రెడ్డి, మద్యం ముడుపుల వసూళ్లలో కీలకంగా వ్యవహరించిన రాజ్ కెసిరెడ్డి తోడల్లుడు ముప్పిడి అవినాష్‌రెడ్డి, వీరి అనుచరులు బూనేటి చాణక్య, టి.కిరణ్‌కుమార్‌రెడ్డి, సైఫ్ అహ్మద్‌తో పాటు మద్యం ముడుపుల సొత్తు రూటింగ్ కోసం వినియోగించిన పలు డొల్ల సంస్థల యాజమాన్యాలను నిందితులుగా ఈడీ చేర్చింది.దేశ చరిత్రలోనే ఇది అతిపెద్ద మద్యం కుంభకోణం కావటంతో పాటు సరఫరా కంపెనీలు, డిస్టిలరీల నుంచి వసూలు చేసిన దాదాపు రూ.3,200 కోట్ల ముడుపులను కల్పిత, ఊహాజనిత కంపెనీల ద్వారా వివిధ దశల్లో రూటింగ్ చేసి అంతిమ లబ్ధిదారుకు చేర్చినట్లు ప్రాథమికంగా గుర్తించిన ఈడీ దర్యాప్తులో మూలాలను వెలికితీస్తోంది.

# ఏపీలో నాలుగు రాజ్యసభ స్థానాలు ఏకగ్రీవం : ఈసీ



**అమరావతి :** ఆంధ్రప్రదేశ్‌లో త్వరలో ఖాళీ అవుతున్న నాలుగు రాజ్యసభ స్థానాలకు ( కూటమి అభ్యర్థులు ఏకగ్రీవం గా ఎన్నికయ్యారు. గత వారం రోజులుగా జరుగుతున్న ఎన్నికల ప్రక్రియ తుది ఘట్టానికి చేరుకుంది. రాష్ట్రంలో టీడీపీ(, బీజేపీ , జనసేన కూటమిగా కొనసాగుతున్న విషయం తెలిసిందే.కాగా నాలుగు రాజ్యసభ స్థానాలకు గాను మూడు టీడీపీ, ఒకటి జనసేన తీసుకుంది. టీడీపీ మూడులో భాష్యం రామకృష్ణ, సానా సతీష్, చింతకాయల విజయ్, జనసేన తరుపున లింగమనేని రమేష్ రాజ్యసభకు నామినేషన్లు దాఖలు చేశారు. ఎన్నికల ప్రక్రియ ముగియడంతో నాలుగు స్థానాలకు ఎవరూ కూడా నామినేషన్లు వేయక పోవడంతో టీడీపీ, జనసేన సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని ఎన్నికల సంఘం వెల్లడించింది.

# పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజుపై దాడికి యత్నం వ్యక్తి అరెస్ట్



**ఏలూరు, జూన్ 11:** పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజుపై దాడికి యత్నించిన వ్యక్తిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఎమ్మెల్యేపై పూనెం వంశీ అనే వ్యక్తి గత కొద్దిరోజులుగా సోషల్ మీడియాలో అసత్య ప్రచారాలు చేస్తున్నాడు. దీనిపై పోలీసులకు ఎమ్మెల్యే ఫిర్యాదు చేశారు. దీంతో వంశీని పోలీసులు (బుధవారం) పోలీస్‌స్టేషన్‌కు పిలిపించి.. కౌన్సిలింగ్ ఇచ్చి పంపించేశారు. దీనిపై ఆగ్రహంతో ఉన్న వంశీ (గురువారం) ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి వచ్చి నానా హంగామా చేశాడు.ఎమ్మెల్యేతో వాగ్వాదానికి దిగడంతో పాటు ఆయనపై దాడి చేసేందుకు యత్నించాడు. వెంటనే అప్రమత్తమైన ఎమ్మెల్యే గన్‌మెన్.. వంశీని అడ్డుకున్నారు. ఆపై క్యాంపు ఆఫీసు సిబ్బంది పోలీసులకు సమాచారం అందించారు. అక్కడకు చేరుకున్న పోలీసులు.. వంశీని అదుపులోకి తీసుకున్నారు. ఈ ఘటనపై జీలుగుమిల్లి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# ఏపీలో తొలి పైలట్ శిక్షణా కేంద్రం
## రాజమహేంద్రవరంలో ఎంపీ పురందేశ్వరి శంకుస్థాపన

రాష్ట్రంలో మొట్టమొదటి పైలట్ శిక్షణా కేంద్రానికి పునాది రాయి పడింది. తూర్పు గోదావరి జిల్లా రాజమహేంద్రవరం విమానాశ్రయం సమీపంలో ఈ అకాడమీ నిర్మాణానికి స్థానిక ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి ఘనంగా శంకుస్థాపన చేశారు. రూ.100 కోట్ల భారీ పెట్టుబడితో "జార్విస్ ఏవియేషన్ అకాడమీ" ఈ ఫ్లైట్ ట్రైనింగ్ ఆర్గనైజేషన్‌ను ఏర్పాటు చేస్తోంది. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, విమానయాన రంగ నిపుణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.రూ.100 కోట్ల పెట్టుబడి : దేశంలో ప్రస్తుతం సుశిక్షితులైన పైలట్లకు డిమాండ్ రోజురోజుకూ విపరీతంగా పెరుగుతోంది. దీనిని దృష్టిలో ఉంచుకుని ఈ ఫ్లైట్ ట్రైనింగ్ ఆర్గనైజేషన్‌ను ఇక్కడ ఏర్పాటు చేస్తున్నట్లు ఎంపీ పురందేశ్వరి తెలిపారు. జార్విస్ ఏవియేషన్ అకాడమీ సంస్థ అత్యాధునిక సాంకేతికతతో దీనిని నిర్మిస్తోంది. రాజమహేంద్రవరం ప్రాంతానికి పెద్ద ఎత్తున పెట్టుబడులు రావాలన్న ప్రజల ఆకాంక్ష ఈ ప్రాజెక్టుతో నెరవేరుతోందని ఆమె హర్షం వ్యక్తం చేశారు.ఎవరెవరికి శిక్షణ? అర్హతలు ఏంటి? : ఈ అకాడమీలో కేవలం



పైలట్లకు మాత్రమే కాకుండా విమానయాన రంగానికి చెందిన వివిధ విభాగాల్లో అంతర్జాతీయ స్థాయి శిక్షణ ఇస్తారు. ఇంటర్మీడియట్ చదివిన విద్యార్థులను ఎంపిక చేసి ప్రొఫెషనల్ పైలట్లుగా తీర్చిదిద్దుతారు. పైలట్లతో పాటు విమాన క్యాబిన్ క్రూ, ఎయిర్ హోస్టెస్, ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్ సిబ్బందికి కూడా ఇక్కడ ప్రత్యేక శిక్షణ ఉంటుంది. విమానయాన రంగానికి అనుబంధంగా ఉన్న అన్ని విభాగాల వారికి ఇక్కడ అత్యుత్తమ శిక్షణ ఇస్తారు. దశల వారీగా ఏటా 500 మందికి శిక్షణ ఇచ్చి ఉపాధి కల్పించడమే ఈ సంస్థ ప్రధాన లక్ష్యం.6 నెలల్లో అందుబాటులోకి : ఈ ప్రాజెక్టును వేగంగా పూర్తి చేసేం దుకు జార్విస్ ఏవియేషన్ అకాడమీ ప్రణాళికలు సిద్ధం చేసింది. సంస్థ సీఈవో ఫణీంద్ర మాట్లాడుతూ కేవలం 5 నుంచి 6 నెలల్లోనే ఈ కేంద్రాన్ని పూర్తి చేసి అందుబాటులోకి తెస్తామన్నారు. మొదటి దశలో శిక్షణ కోసం ఇప్పటికే 6 అత్యాధునిక ఎయిర్ క్రాఫ్టులను (విమానాలను) ఆర్డర్ చేశారు. భవిష్యత్తులో ఈ సంఖ్యను 12 ఎయిర్ క్రాఫ్టులకు పెంచే ఆలోచనలో సంస్థ ఉంది. విమానాలు ఇక్కడికి వచ్చాక స్టూడెంట్ రిక్రూ ట్మెంట్ ప్రక్రియ ప్రారంభమవుతుంది. తొలుత ఒక బ్యాచ్ కు 35 మంది చొప్పున రెండు బ్యాచ్ లలో ఏడాదికి 70 మందికి పైలట్ శిక్షణ ఇస్తారు. ఆ తర్వాత క్రమంగా మరిన్ని సరికొత్త కోర్సులు ప్రారంభిస్తూ అభ్యర్థుల సంఖ్యను పెంచు తారు. దేశంలో విమాన యాన రంగ ప్రగతి : కేంద్ర ప్రభుత్వం విమానయాన రంగానికి పెద్దపీట వేస్తోందని ఎంపీ పురందేశ్వరి ఈ సందర్భంగా గుర్తు చేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రత్యేక శ్రద్ధ పెట్టడం వల్లే దేశంలో ఎయిర్‌పోర్టుల సంఖ్య 166కి పెరిగిందన్నారు. విమానయాన రంగాన్ని, దానికి అనుబంధ రంగాలను మరింత అభివృద్ధి చేసేలా కూటమి ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుంటో ందని ఆమె స్పష్టం చేశారు. రాజమండ్రిలో ఈ అకాడమీ ఏర్పాటు కావడం స్థానిక యువతకు ఎంతో మేలు చేస్తుందని పేర్కొన్నారు. "రాజమహేంద్రవరంలో పెట్టుబడులు రావాలని మనం ఆకాంక్షిస్తున్నామో, ఆ పెట్టుబడుల రూపంలో జార్విస్ ఏవియేషన్ కంపెనీ వారు పైలట్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూషన్‌కు ఇవాళ శంకుస్థాపన చేసుకున్నాం. ఒక 6 నెలల్లో ఇది పూర్తిగా రెడీ అయ్యే అవకాశం ఉంది. దీని ద్వారా పైలట్‌లకు ఇక్కడే అత్యుత్తమ శిక్షణ ఇస్తారు. ప్రతి బ్యాచ్‌లో 30 నుంచి 35 మంది వరకు ట్రైనింగ్ తీసుకునే అవకాశం ఉంటుంది."– దగ్గుబాటి పురందేశ్వరి, రాజమహేంద్రవరం ఎంపీ

# 9 ఏళ్లుగా అవస్థలు – మంత్రి నాదెండ్ల చొరవతో చిన్నమ్మకు అందిన రేషన్‌కార్డు

**గుంటూరు జిల్లా:** తెనాలిలోని వీఎస్సార్ అండ్ ఎన్వీఆర్ కాలేజీ రోడ్డులో ఆ చిన్న ఇల్లు ఉంది. అందులోనే మేకల చిన్నమ్మ తన భర్త, ఇద్దరు పిల్లలతో కలిసి నివసిస్తోంది. ఆమె భర్త ఒక చిన్న హోటల్‌లో పని చేస్తూ రోజువారీ కూలి తెచ్చేవాడు. ఆ వచ్చే కొద్దిపాటి డబ్బుతో ఇద్దరు పిల్లలను చదివించడం, ఇల్లు గడవడం చాలా కష్టంగా ఉండేది.ప్రభుత్వ తెల్లరేషన్ కార్డు ఉంటే తక్కువ ధరకే సరుకులు దొరుకుతాయి, పిల్లల చదువులకు, ఆరోగ్యానికి ప్రభుత్వ సాయం అందుతుందని చిన్నమ్మకు చిన్న ఆశ. దాని కోసం ఆమె ఏకంగా తొమ్మిది సంవత్సరాలుగా ఆఫీసుల చుట్టూ తిరిగింది. దరఖాస్తులు ఇచ్చింది. కానీ ఏళ్లు గడుస్తున్నా రేషన్ కార్డు మాత్రం రాలేదు. రేషన్? కార్డ్? వస్తుందని ఆమె పెట్టుకున్న ఆశలు దాదాపుగా కోల్పోయింది.బుధవారం ఉదయం ఆ వీధిలోకి ప్రజల



సమస్యలు తెలుసుకోవడానికి మంత్రి నాదెండ్ల మనోహర్ వచ్చారు. చుట్టుపక్కల జనం అంతా అక్కడే గుమికూడారు. చిన్నమ్మ తన చేతిలో ఉన్న పాత దరఖాస్తు కాగితాలను గట్టిగా పట్టుకుని, జనాన్ని దాటుకుంటూ మంత్రి దగ్గరికి వెళ్లింది. కన్నీళ్లతో తన తొమ్మిదేళ్ల బాధను చెప్పుకుంది. "నేను ఇళ్లల్లో పని చేస్తాను. నా భర్త హోటల్?లో పని చేస్తాడు. మాకు మా పిల్లల పోషణ భారంగా మారింది. తొమ్మిదేళ్లుగా రేషన్ కార్డు లేక ఏ ప్రభుత్వ పథకమూ అందడం లేదు. ఎలాగైనా మాకు రేషన్ కార్డ్ వచ్చేలా చూడండి" అని అర్జీ పెట్టుకుంది. మంత్రి నాదెండ్ల మనోహర్ ఆమె తెచ్చిన రేషన్ కార్డుకు సంబంధించిన పేపర్లను తీసుకుని సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు. వెంటనే అక్కడే ఉన్న తహసిల్దార్ గోపాలకృష్ణను పత్రాలను పరిశీలించి వారికి తగిన న్యాయం చేయమని ఆదేశించారు. దీంతో అధికారులు వెంటనే పనులు పూర్తి చేసి, సాయంత్రానికి కొత్త రేషన్ కార్డును సిద్ధం చేశారు.మంత్రి నాదెండ్ల మనోహర్, తహసీల్దార్ స్వయంగా చిన్నమ్మ ఇంటికి నేరుగా వెళ్లి కొత్త రేషన్ కార్డును అందజేశారు. తొమ్మిదేళ్లుగా రాని కార్డు, కేవలం కొన్ని గంటల్లోనే తన చేతికి వచ్చేసరికి చిన్నమ్మ సంతోషం వ్యక్తం చేసింది. తన ఇన్నేళ్ల నిరీక్షణకు కూటమి ప్రభుత్వం సమాధానం చెప్పిందని మంత్రికి కృతజ్ఞతలు తెలిపింది."నా పేరు మేకల చిన్నమ్మ, నేను తెనాలికి చెందినదాన్ని. మా కుటుంబంలో నలుగురు సభ్యులు ఉంటాం. నేను, నా భర్త , మా ఇద్దరు పిల్లలు. నా భర్త ఒక హోటల్‌లో పనిచేస్తుండగా, నేను ఇంటి పని మనిషిగా పనిచేస్తున్నాను. మాకు రేషన్ కార్డు లేదు. 2017 నుంచి రేషన్ కార్డు కోసం గత ప్రభుత్వ అధికారుల చుట్టూ, అలాగే స్థానిక సచివాలయాల చుట్టూ ఏళ్ల తరబడి తిరిగినా ఎటువంటి పరిష్కారం దొరకలేదు.

# ఏపీ లిక్కర్ స్కామ్.. తెలుగు రాష్ట్రాల్లో మరోసారి ఈడీ సోదాలు

**అమరావతి, జూన్ 11:** ఏపీ లిక్కర్ స్కామ్‌కు సంబంధించి తెలుగు రాష్ట్రాల్లో ఈడీ మరోసారి సోదాలు నిర్వహిస్తోంది. (గురువారం) తెల్లవా రుజాము నుంచి సోదాలు జరుగుతున్నట్లు తెలుస్తోంది. హైదరాబాద్‌లోని 10 చోట్ల ఈడీ అధికారులు తనిఖీలు చేస్తున్నారు. పెద్ద ఎత్తున హవాలాతో పాటు, మనీలాండరింగ్ ద్వారా నిధులు మళ్లించినట్లు గుర్తించిన అధికారులు.. పలు బృందాలుగా ఏర్పడి ఏకకాలంలో హైదరా బాద్, నార్సింగి, మంచిరేవుల ప్రాంతాల్లో సోదాలు నిర్వహించారు. ఈ కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న రాజ్ కసిరెడ్డికి చెందిన ఇళ్లు, కార్యాలయాల్లోనూ సోదాలు జరుగుతున్నా యి.ఈ కేసులో పలు కంపెనీలతో పాటు కార్పొ రేట్ కార్యాలయాల్లోనూ గతంలో ఈడీ అధికా రులు సోదాలు నిర్వహించిన విషయం తెలిసిం దే.




అందులో లభించిన సమాచారం, గతంలో నిందితులు ఇచ్చిన సమాచారం ఆధారంగా పెద్దఎత్తున ఆర్థిక లావాదేవీలు జరిగినట్లు ఈడీ గుర్తించింది. ఈ కేసులో నిందితుడిగా ఉన్న రాజ్ కసిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, రిటైర్డ్ ఐఏఎస్ ధనుంజయ్ రెడ్డి, ఆడిటర్ బాలాజీ గోవిందప్ప, ఏపీ మాజీ సీఎం వైఎస్ జగన్ ఓఎస్డీగా పనిచేసిన కృష్ణమోహన్ రెడ్డి నివాసాల్లో కూడా గతంలో ఈడీ అధికారులు సోదాలు చేశారు. ఆ సమయంలో పెద్దఎత్తున పత్రాలను స్వాధీనం చేసుకున్నారు.

TGTEL/25/A1132
జనంవార్త
ప్రతి అక్షరం.. జనం కోసం..

# వాణిజ్య నౌకలపై దాడులు ఆందోళనకరం- భారతీయుల భద్రతే మా ప్రథమ ప్రాధాన్యం



పశ్చిమాసియాలో కొనసాగుతున్న ఘర్షణలు, గల్ఫ్ ప్రాంతంలో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితులపై భారత్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. వాణిజ్య నౌకలు, సముద్ర రవాణా మార్గాలపై జరుగుతున్న దాడులను ఖండిస్తూ, ప్రాంతీయ శాంతి భద్రతల పరిరక్షణకు అన్ని దేశాలు కలిసి పనిచేయాల్సిన అవసరం ఉందని పేర్కొంది. ఐక్యరాజ్యసమితి భద్రతా మండలిలో 'అంతర్జాతీయ శాంతి, భద్రత పరిరక్షణ -- పశ్చిమాసియాలో రాజకీయ పరిష్కారాలు, మధ్యవర్తిత్వం, శాశ్వత శాంతి కోసం సంభాషణ అంశంపై జరిగిన చర్చలో భారత్ శాశ్వత ప్రతినిధి పర్వతనేని హరీశ్ ఈ అభిప్రాయాలు వెల్లడించారు.ప్రపంచ సముద్ర వాణిజ్యంలో భారతీయులు కీలక పాత్ర పోషిస్తున్న నేపథ్యంలో వాణిజ్య నౌకలను లక్ష్యంగా చేసుకోవడం ఆందోళనకరమని హరీశ్ పేర్కొన్నారు. ప్రాంతీయ ఘర్షణల కారణంగా పలువురు భారతీయులు ప్రాణాలు కోల్పోయారని, మరికొందరు అదృశ్యమైనట్లు సమాచారం ఉందని తెలిపారు. సముద్ర మార్గాలు అంతర్జాతీయ వాణిజ్యానికి జీవనాడిలాంటివని, వాటిపై దాడులు ప్రపంచ ఆర్థిక వ్యవస్థను దెబ్బతీసే ప్రమాదం ఉందని హెచ్చరించారు. వాణిజ్య నౌకలను సైనిక లక్ష్యాలుగా మార్చడం అంతర్జాతీయ నిబంధనలకు విరుద్ధమని స్పష్టం చేశారు.గల్ఫ్‌లోని భారతీయుల భద్రతే ప్రధానం"గల్ఫ్ ప్రాంతంలోని వివిధ దేశాల్లో దాదాపు కోటి మంది భారతీయులు నివసిస్తూ, ఉపాధి పొందుతున్నారు. వారి భద్రత, సంక్షేమం భారత ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్య అంశం. అదేవిధంగా భారత వాణిజ్య, ఇంధన సరఫరా వ్యవస్థలు ఈ ప్రాంత స్థిరత్వంపై అధికంగా ఆధారపడి ఉన్నాయి. ప్రాంతంలో పెద్ద ఎత్తున అస్థిరత ఏర్పడితే భారత ఆర్థిక వ్యవస్థపై కూడా తీవ్ర ప్రభావం పడే అవకాశం ఉంది. ప్రస్తుత ఘర్షణలు మరింత తీవ్రరూపం దాల్చడం, ఇతర దేశాలకు విస్తరించడం ప్రపంచవ్యాప్తంగా ఆందోళన కలిగిస్తోంది. పెరుగుతున్న ప్రాణనష్టం, విధ్వంసం, సాధారణ జీవనం స్తంభించడం, ఆర్థిక కార్యకలాపాలు దెబ్బతినడం వంటి పరిణామాలు ప్రాంతీయ ప్రజలపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. భారత్‌కు భౌగోళికంగా సమీప ప్రాంతం కావడంతో పాటు భద్రతా, ఆర్థిక ప్రయోజనాలు ముడిపడి ఉండటంతో ఈ పరిణామాలను అత్యంత సున్నితంగా గమనిస్తున్నాం"--పర్వతనేని హరీశ్, ఐరాసలో భారత్ శాశ్వత ప్రతినిధిసంభాషణ, దౌత్యానికి ప్రాధాన్యంప్రస్తుత సంక్షోభానికి శాంతియుత పరిష్కారమే సరైన మార్గమని పర్వతనేని హరీశ్ మరోసారి స్పష్టం చేశారు. నౌకాయాన స్వేచ్ఛకు ఆటంకాలు కలిగించకుండా చూడాలని, అంతర్జాతీయ వాణిజ్యానికి భంగం కలగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే పౌరులు, వారి నివాస ప్రాంతాలు, కీలక మౌలిక సదుపాయాలను లక్ష్యంగా చేసుకునే చర్యలను నిలిపివేయాలని కోరారు. సైనిక చర్యల కంటే సంభాషణ, దౌత్యపరమైన చర్చల ద్వారానే సమస్యలను పరిష్కరించవచ్చని పేర్కొన్నారు. ప్రాంతంలో శాంతి నెలకొల్పేందుకు జరుగుతున్న అన్ని ప్రయత్నాలకు భారత్ సంపూర్ణ మద్దతు ఇస్తుందని వెల్లడించారు.

# తమిళనాడులో ఉప ఎన్నికల సందడి.




తమిళనాడులో ఉప ఎన్నికల సందడి నెలకొన్నది. ఆ రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ఐదు అసెంబ్లీ నియోజకవర్గాలకు ఉప ఎన్నికలు నిర్వహించేందుకు భారత ఎన్నికల సంఘం ప్రాథమిక ఏర్పాట్లు ప్రారంభించింది. ముఖ్యమంత్రి విజయ్ సహా పలువురు ఎమ్మెల్యేల రాజీనామాలతో ఈ స్థానాలు ఖాళీ అయ్యాయి. ఇటీవలి ఎన్నికల్లో తిరుచ్చి ఈస్ట్ పెరంబూర్ స్థానాల నుంచి గెలిచిన విజయ్.. నిబంధనల ప్రకారం తిరుచ్చి ఈస్ట్ స్థానానికి రాజీనామా చేశారు. దీంతో ఆ స్థానం ఖాళీ అయిందిదీనికి తోడు టీఎంసీ ప్రభుత్వానికి విశ్వాస పరీక్షలో మద్దతిచ్చిన నలుగురు అన్నాడీఎంకే ఎమ్మెల్యేలు ఎస్ జయకుమార్ (పెరందురై), మరగతం కుమరవేల్ (మధురాంతకం), పీ సత్యభామ (ధారపురం), ఇసక్కి సుబ్బయ్య (అంబ సముద్రం) తమ పదవులకు రాజీనామా చేసి అధికార పార్టీలో చేరారు. దాంతో మరో నాలుగు స్థానాలు ఖాళీ అయ్యాయి. ఈ నేపథ్యంలో ఎన్నికల సంఘం క్షేత్రస్థాయిలో ఏర్పాట్లు మొదలుపెట్టింది. జూన్ 22 నాటికి అన్ని సన్నాహక ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా ఎన్నికల అధికారులను ఈసీ ఆదేశించింది.ఐదు నియోజకవర్గాలకు రిటర్నింగ్, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులను కూడా నియమించింది. పరిపాలన, సమీక్షించిన తర్వాత రాబోయే వారాల్లో ఉప ఎన్నికల షెడ్యూల్‌పై అధికారిక ప్రకటన వెలువడే అవకాశం ఉంది.

# మాతో ఉంటారా అభిషేక్‌తో ఉంటారా మమతకు కల్యాణ్ బెనర్జీ అల్టిమేటం



ఇప్పటికే తీవ్ర అంతర్గత విభేదాలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న తృణమూల్ కాంగ్రెస్ లో కీలక పరిణామాలు చోటుచేసుకుం టున్నాయి. టీఎంసీ సీనియర్ నేత, ఎంపీ కల్యాణ్ బెనర్జీ పార్టీ అధినేత మమతా బెనర్జీకి నేరుగా అల్టిమేటం జారీ చేశారు. మమత మేనల్లుడు, టీఎంసీ కీలక నేత అభిషేక్‌పై తాజాగా తృణమూల్ ఎంపీ కల్యాణ్ బెనర్జీ తీవ్ర విమర్శలు చేశారు 'నేను మమత దీదీ వెంటే ఉన్నాను. కానీ, ఆమె ఎవరి పక్షంలో ఉన్నారో తేల్చుకోవాలి. మమత మాతో ఉంటారా.. లేక అభిషేక్‌తో ఉంటారా' అని కల్యాణ్ ప్రశ్నించారు. సంతకాల ఫోర్జరీ కేసులో చివరి నిమిషంలో తనను న్యాయవాదిగా తొలగించి అభిషేక్ అవమానించారని కల్యాణ్ ఆవేదన వ్యక్తం చేశారు. అభిషేక్‌కు సీనియర్ లీడర్లను గౌరవించడం రాదని, అహంకారంతో తనను తాను కింగ్‌లా భావించుకోవడం వల్లే పార్టీ ధ్వంసమవుతోందని కల్యాణ్ పేర్కొన్నారు .ఇటీవల అసెంబ్లీ ఎన్నికల్లో పరాజయంతో టీఎంసీకి ఎమ్మెల్యేలు, ఎంపీలు పార్టీని వీడి వెళ్లిపోయారు. ముఖ్యంగా మమత మేనల్లుడు అభిషేక్ బెనర్జీపై చాలా కాలంగా ఉన్న అసంతృప్తిని పార్టీ నేతలు బహిరంగంగా వెళ్లగక్కుతున్నారు. తాజాగా, టీఎంసీ రాజ్యసభ ఎంపీ ప్రకాశ్ బైరక్ కూడా రాజీనామా చేశారు. వారం రోజుల వ్యవధిలో రాజ్యసభకు రాజీనామా చేసిన మూడో టీఎంసీ ఎంపీగా ప్రకాశ్ బైరక్ నిలిచారు. దీంతో ఎగువ సభలో తృణమూల్ ఎంపీల బలం పదికి తగ్గింది.

# సుప్రీంకోర్టుకు మీనాక్షి నటరాజన్- పిటిషన్‌పై శుక్రవారం విచారణ



**మధ్యప్రదేశ్:** రాజ్యసభ ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ నాయకురాలు మీనాక్షి నటరాజన్‌కు సంబంధించిన నామినేషన్ వివాదం సుప్రీంకోర్టుకు చేరింది. ఆమె నామినేషన్ పత్రాలను తిరస్కరించిన నిర్ణయాన్ని సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్‌ను దాఖలు చేసింది. దీనిని శుక్రవారం విచారించనున్నట్లు అత్యున్నత న్యాయస్థానం తెలిపింది. జస్టిస్ ప్రశాంత్ కుమార్ మిశ్రా, జస్టిస్ అతుల్ ఎస్ చందుర్కర్‌తో కూడిన ధర్మాసనం ఈ అంశాన్ని పరిశీలించింది. అయితే ఎన్నికల ప్రక్రియ కొనసాగుతున్న సమయంలో ఇలాంటి పిటిషన్ విచారణకు అనుకూలమా అనే అంశంపై ధర్మాసనం ప్రశ్నలు లేవనెత్తింది.సుప్రీంకోర్టులో దాఖలైన పిటిషన్‌లో రిటర్నింగ్ అధికారి నిర్ణయం చట్టవిరుద్ధం, ఏకపక్షం, పక్షపాత ధోరణితో కూడుకున్నదిగా మీనాక్షి నటరాజన్ పేర్కొన్నారు. నామినేషన్ పత్రాలను తిరస్కరించిన ఉత్తర్వులను వెంటనే రద్దు చేయాలని, తన అభ్యర్థిత్వాన్ని పునరుద్ధరించాలని కోరారు. ఎన్నికల ప్రక్రియ కొనసాగుతున్నందున ఈ అంశాన్ని అత్యవసరంగా విచారించాలని పిటిషన్‌లో విజ్ఞప్తి చేశారు.సింఘ్వీ వాదనలుమీనాక్షి నటరాజన్ తరఫున సీనియర్ న్యాయవాది అభిషేక్‌మను సంఘ్వీ వాదనలు వినిపించారు. రిటర్నింగ్ అధికారి తప్పుగా నామినేషన్‌ను తిరస్కరించారని ఆయన పేర్కొన్నారు. ప్రజాప్రాతినిధ్య చట్టం ప్రకారం అభ్యర్థి కనీసం రెండేళ్ల శిక్ష విధించే అవకాశం ఉన్న క్రిమినల్ కేసులను మాత్రమే అఫిడవిట్‌లో పేర్కొనాల్సి ఉంటుందని ఆయన వాదించారు. ప్రస్తుత కేసులో కేవలం సమన్లు మాత్రమే జారీ అయ్యాయని, పూర్తి స్థాయి నేర విచారణ దశకు చేరుకోలేదని తెలిపారు. అందువల్ల నామినేషన్ తిరస్కరణకు ఆధారం లేదని సింఘ్వీ కోర్టు దృష్టికి తీసుకువచ్చారు.ఎన్నికల సంఘం ఆభ్యంతరంరాజ్యసభ ఎన్నికల రిటర్నింగ్ అధికారి అరవింద్ శర్మ జారీ చేసిన ఉత్తర్వుల్లో మీనాక్షి నటరాజన్ సమర్పించిన అఫిడవిట్ అసంపూర్ణంగా ఉందని పేర్కొన్నారు. నామినేషన్‌తో పాటు సమర్పించిన ఫారం-26లో ఒక కోర్టు ఫిర్యాదుకు సంబంధించిన వివరాలు వెల్లడించలేదని పరిశీలనలో తేలినట్లు తెలిపారు. అందువల్ల నిబంధనల ప్రకారం ఆమె నామినేషన్‌ను తిరస్కరించినట్లు పేర్కొన్నారు. ఎన్నికల సంఘం తరఫున హాజరైన సీనియర్ న్యాయవాది డీఎస్ నాయుడు కూడా పిటిషన్ ప్రస్తావనను వ్యతిరేకించారు. పిటిషన్ ప్రతిని ఎన్నికల సంఘానికి అందించలేదని ఆయన ధర్మాసనం దృష్టికి తీసుకువచ్చారు. పూర్తి ప్రక్రియ పాటించకుండా అత్యవసర విచారణ కోరడం సరికాదని అభిప్రాయపడ్డారు. సుప్రీం కోర్టు ప్రశ్నలువిచారణ సందర్భంగా జస్టిస్ ప్రశాంత్ కుమార్ మిశ్రా కీలక వ్యాఖ్యలు చేశారు. ఎన్నికల ప్రక్రియ ఇప్పటికే కొనసాగుతున్న నేపథ్యంలో ఈ పిటిషన్ ఆవశ్యకత ఏమిటని ప్రశ్నించారు. ఇలాంటి అంశాల్లో సాధారణంగా ఎన్నికల ఫలితాల అనంతరం పిటిషన్ దాఖలు చేయడమే సరైన మార్గమని ఆయన అభిప్రాయపడ్డారు. దీంతో పిటిషన్ ప్రాథమిక అర్హత అంశమే ఇప్పుడు ప్రధాన చర్చగా మారింది. అయితే పిటిషన్‌లో ఉన్న సాంకేతిక లోపాలను సరిదిద్దిన తర్వాత శుక్రవారం విచారణకు జాబితాలో చేర్చాలని ధర్మాసనం ఆదేశించింది.ఎన్నికల సంఘాన్ని కలిసిన కాంగ్రెస్ నేతలుఈ వివాదం నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ కూడా ఎన్నికల సంఘం తలుపు తట్టింది. బుధవారం పార్టీకి చెందిన పది మంది సభ్యుల ప్రతినిధి బృందం ఢిల్లీలో ఎన్నికల సంఘం అధికారులను కలిసి ఫిర్యాదు చేసింది. నామినేషన్ తిరస్కరణ నిర్ణయం ప్రజాప్రాతినిధ్య చట్టంలోని నిబంధనలకు విరుద్ధమని కాంగ్రెస్ నేతలు ఎన్నికల సంఘానికి వివరించారు. అభ్యర్థిపై ఉన్న కేసు ఇంకా ప్రాథమిక దశలోనే ఉందని, అలాంటి పరిస్థితిలో నామినేషన్‌ను తిరస్కరించడం అన్యాయమని వాదించారు. తెలంగాణ కేసుపై బీజేపీ అభ్యంతరంమధ్యప్రదేశ్ అసెంబ్లీ వర్గాల సమాచారం ప్రకారం బీజేపీ అభ్యర్థి మహేశ్ కేవట్ ఈ అంశంపై రిటర్నింగ్ అధికారికి ఫిర్యాదు చేశారు. తెలంగాణలో నమోదైన ఒక కేసుకు సంబంధించిన వివరాలను మీనాక్షి నటరాజన్ తన అఫిడవిట్‌లో ప్రస్తావించలేదని ఆయన ఆరోపించారు. ఈ ఫిర్యాదును పరిశీలించిన అనంతరం రిటర్నింగ్ అధికారి నామినేషన్‌ను తిరస్కరించినట్లు తెలుస్తోంది. మధ్యప్రదేశ్‌లోని మూడు రాజ్యసభ స్థానాలకు జూన్ 18న ఎన్నికలు జరగ నున్నాయి. జూన్ 8తో నామినేషన్ల దాఖలు గడువు ముగియగా, పత్రాల పరిశీలన ప్రక్రియ ఇప్పటికే ప్రారంభమైంది. ఈ నేపథ్యంలో మీనాక్షి నటరాజన్ పిటిషన్‌పై సుప్రీంకోర్టు తీసుకునే నిర్ణయం రాజకీయంగా, న్యాయపరంగా ప్రాధాన్యం సంతరించుకుంది.

# టీఎంసీలో రాజీనామాల పరంపర- రాజ్యసభ సభ్యత్వానికి ప్రకాశ్ గుడ్‌బై



తృణమూల్ కాంగ్రెస్‌కు వరుస ఎదురుదెబ్బలు తగులుతున్నాయి. తాజాగా ఆ పార్టీకి చెందిన మరో సభ్యుడు ప్రకాశ్ చిక్ రాజ్యసభ సభ్యత్వానికి రాజీనామా చేశారు. ఈ మేరకు రాజ్యసభ ఛైర్మన్ సీపీ రాధాకృష్ణన్‌కు లేఖ సమర్పించారు. ఈ వారంలో మట్నత్తం ముగ్గురు ఎంపీలు తృణమూల్‌ను వీడారు. దీంతో పార్టీ అంతర్గత పరిస్థితులపై చర్చ మరింత వేడెక్కింది.గురువారం మీడియాతో మాట్లాడిన ప్రకాశ్, బంగాల్ ప్రజలు ఇచ్చిన తీర్పును గౌరవిస్తూ ఈ నిర్ణయం తీసుకున్నానని తెలిపారు. ప్రజాభిప్రాయాన్ని అంగీకరించి రాజ్యసభ సభ్యత్వానికి రాజీనామా సమర్పించినట్లు వెల్లడించారు. టీఎంసీ అధినేత్రి మమతా బెనర్జీ పట్ల తనకు ఎలాంటి వ్యక్తిగత అసంతృప్తి లేదని తన రాజీనామా పూర్తిగా రాజకీయ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని తీసుకున్న నిర్ణయమని పేర్కొన్నారు. తన నియోజకవర్గంలో పార్టీ ఒక్క స్థానాన్ని కూడా గెలుచుకోలేకపోయిందని గుర్తు చేశారు. ముఖ్యంగా ఉత్తర బంగాల్? ప్రాంతంలో పార్టీ ఆశించిన ఫలితాలు సాధించలేదని చెప్పారు. ఈ పరిస్థితుల్లో పదవిలో కొనసాగడం సమంజసం కాదని భావించి పార్టీకి, పదవికి రాజీనామా చేసినట్లు వెల్లడించారు.బీజేపీ చేరికపై ఉత్కంఠబీజేపీలో చేరికపై ప్రశ్నించగా, ప్రకాశ్ నేరుగా సమాధానం ఇవ్వకుండా, సమయమే చెబుతుందని వ్యాఖ్యానించారు. ఇప్పుడే అన్ని విషయాలు చెప్పే సమయం కాదని, భవిష్యత్తులో తన రాజకీయ ప్రస్థానం ఎలా ఉండబోతుందో వేచి చూడాలని అన్నారు. సరైన సమయంలో అన్ని విషయాలు వెల్లడిస్తానని చెప్పారు. తాను ఇంకా రాజకీయంగా క్రియాశీలంగానే ఉన్నానని బరాయిక్ స్పష్టం చేశారు. రాబోయే రోజుల్లో ఏ నిర్ణయాలు తీసుకుంటానో కాలమే నిర్ణయిస్తుందని పేర్కొన్నారు. రాజీనామా అనంతరం బీజేపీ లోక్‌సభ సభ్యుడు నిశికాంత్ దూబే నివాసానికి ప్రకాశ్ బరాయిక్ వెళ్లడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. దీంతో ఆయన త్వరలోనే బీజేపీలో చేరే అవకాశాలపై ఊహాగానాలు మొదలయ్యాయి. ముగ్గురు రాజీనామాజూన్ 8న రాజ్యసభ సభ్యుడు సుఖేందు శేఖర్ రాయ్ పార్టీ ప్రాథమిక సభ్యత్వంతో పాటు ఎంపీ పదవికి కూడా రాజీనామా చేశారు. ఆ తర్వాత జూన్ 10న మాజీ కేంద్ర మంత్రి, రాజ్యసభ సభ్యురాలు సుష్మితా దేవ్ రాజీనామా చేశారు. అనంతరం అసోం ముఖ్యమంత్రి హిమంత బిశ్వశర్మతో భేటీ అయ్యారు. ఆమె బీజేపీలో చేరే అవకాశం ఉంది.ఇప్పటికే 20 మంది టీఎంసీ లోక్‌సభ ఎంపీలు తమను ప్రత్యేక గ్రూపుగా గుర్తించాలంటూ స్పీకర్‌కు లేఖ రాశారు. వీరిలో భారత మాజీ క్రికెటర్ యూసుఫ్ పఠాన్, నటి సయోనీ ఘోశ్, నటుడు శత్రుఘ్న సిన్హా కూడా ఉన్నట్లు తెలుస్తోంది. ఇప్పుడు ప్రకాశ్ చిక్? రాజీనామా చేయడంతో టీఎంసీలో అంతర్గత అసంతృప్తి తీవ్రంగా ఉందనే సంకేతాలను ఇస్తున్నాయని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.64 మంది ఎమ్మెల్యేల మద్దతు ఉందన్న తిరుగుబాటు వర్గంమరోవైపు టీఎంసీ తిరుగుబాటు వర్గ నేత రితబ్రతా బెనర్జీ తాజాగా కీలక వ్యాఖ్యలు చేశారు. తమ వర్గానికి ప్రస్తుతం 64 మంది ఎమ్మెల్యేల మద్దతు ఉందని ప్రకటించారు. ఇప్పటికే తమకు మద్దతుగా ఉన్న సభ్యుల సంఖ్య పెరిగిందని, త్వరలోనే స్పీకర్‌కు అధికారికంగా లేఖ అందజేస్తామని తెలిపారు. అయితే కాంగ్రెస్‌లో విలీనం జరుగుతుందన్న ప్రచారాన్ని ఆయన ఖండించారుటీఎంసీ నుంచి వరుస రాజీనామాలు, తిరుగుబాటు వర్గం బలం పెరుగుతోందన్న ప్రకటనలు, కీలక నేతల భవిష్యత్ రాజకీయ అడుగులపై నెలకొన్న ఉత్కంఠ బంగాల్ రాజకీయాలను మరింత ఆసక్తికరంగా మార్చాయి. ముఖ్యంగా ప్రకాశ్ బరాయిక్ బీజేపీలో చేరుతారా లేదా అన్న అంశం ఇప్పుడు రాష్ట్ర రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారింది. రాబోయే రోజుల్లో ఆయన తీసుకునే నిర్ణయం బంగాల్ రాజకీయ సమీకరణాలపై ప్రభావం చూపే అవకాశముంది.

# 5 సెకన్లలో 10 రౌండ్ల కాల్పులు.. హర్యానాలో జిమ్ ఆపరేటర్ హత్య..



**చండీఘడ్:** హర్యానాలో దారుణ మర్డర్( జరి గింది. ఓ జిమ్ ఆపరేటర్‌ను సమీపం నుంచి కాల్చి చంపారు. ఈ ఘటన గురువారం ఉదయం హన్సి పట్టణంలో జరిగింది. మృతుడిని కపిల్‌గా గుర్తించారు. అతని వయసు 27 ఏళ్లు. జిమ్ కస్టమర్లకు శిక్షణ ఇస్తున్న సమయంలో అతను జిమ్ బయటే ఉన్నాడు. ఆ సమయంలో ఇద్దరు వ్యక్తులు మోటర్ బైక్‌పై వచ్చి సమీపం నుంచి అతన్ని కాల్చేశారు. కేవలం 5 సెకన్లలోనే 10 రౌండ్ల ఫైరింగ్ చేసినట్లు తెలుస్తోంది. కపిల్‌ను ఆస్పత్రికి తరలించినా.. అతని ప్రాణాలు దక్కలేదు.ఈ ఘటన జరిగిన సమయంలో ఆ జిమ్ సమీపం వద్ద ఉన్న ఓ మహిళ గాయపడింది. ఆమెను హిసార్‌లోని సివిల్ ఆస్పత్రికి తరలించారు. ఏ కారణం చేత జిమ్ శిక్షకుడిపై దుండగులు కాల్పులు జరిపారో ఇంకా పోలీసులు వెల్లడించలేదు. సీసీటీవీ ఫుటేజ్ ఆధారంగా పోలీసులు ఆ దుండగులను పట్టుకునే ప్రయత్నం చేస్తున్నారు. జింద్ జిల్లాలోని దాలంవాలా గ్రామం బాధితుడి స్వస్థలం. హన్సీ పట్టణంలోని శాంతి నగర్‌లో అతను ప్రస్తుతం నివాసం ఉంటున్నాడుజిమ్ ఆపరేటర్ హత్య వెనుక లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్ ఉన్నట్లు పోలీసులు అనుమానిస్తున్నారు.

# ఒమన్ తీరం వద్ద అమెరికా దాడి.. ముగ్గురు భారత నావికులు మృతి



**న్యూఢిల్లీ:** అమెరికా వైమానిక దాడిలో భారత్‌కు చెందిన ముగ్గురు నావికులు మృతిచెందారు. వాస్తవానికి గత వారం జరిగిన ఆ ఘటనలో ఆ నావికులు మిస్సైనట్లు భావించారు. కానీ ఒమన్ తీరంలో వాణిజ్య నౌకపై జరిగిన దాడిలో ఆ ముగ్గురు నౌకాదళ సిబ్బంది మృతిచెందినట్లు షిప్పింగ్ శాఖ మంత్రి సర్బానంద సోనోవాల్ తెలిపారు. ఎంటీ సిట్టిబెల్లో అనే నౌకలో మొత్తం 28 మంది సిబ్బంది ఉన్నారు. దీంట్లో 24 మంది భారతీయులే. విదేశీయుల్లో ఇద్దరు పాకిస్తానీలు, ఒకరు ఉక్రెయిన్ , రష్యా వ్యక్తి ఉన్నారు. గల్ఫ్ ఆఫ్ ఒమన్‌లో ఆ నౌకపై అమెరికా దాడి చేసింది. మృతిచెందిన వారిని డెక్ క్యాడెట్ ఆదిత్య శర్మ , ఇంజిన్ ఫిట్టర్ శివానంద చౌరాసియా, చీఫ్ ఇంజినీర్ పట్నాలా సురేశ్‌గా గుర్తించారు. ఒమన్ తీరంలో వెళ్తున్న నౌకపై ప్రిసిషన్ మునిషన్ బాంబులతో సెంట్రల్ కమాండ్ దళాలు అటాక్ చేశాయి. ఇరాన్ సంక్షోభ వేళ ఆ నౌక ఆదేశాలను ఉల్లంఘించినట్లు ఆరోపణలు ఉన్నాయి.అయితే ఐక్యరాజ్యసమితి వేదికగా ఆ దాడిని ఇండియా ఖండించింది. 24 మంది భారతీయులున్న నౌకపై అమెరికా నేవీ దాడి చేసిందన్నారు. హోర్ముజ్‌ను క్రాస్ చేస్తున్న సమయంలో ఈ ఘటన జరిగిందన్నారు. ఇరాన్ నుంచి ఇంధనం తీసుకెళ్తున్న వాణిజ్య నౌకపై తమ యుద్ధవిమానాలు దాడి చేసినట్లు సెంట్రల్ కమాండ్ చెప్పింది.

# కాంగ్రెస్‌లో టీఎంసీ విలీన వార్తలు పూర్తిగా అవాస్తవం



**న్యూఢిల్లీ:**కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా కాంగ్రెస్ జాతీయ, రాష్ట్ర స్థాయిలో ఆందోళనలు చేపట్టనున్నట్లు ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కె.సి. వేణుగోపాల్ గురువారం ప్రకటించారు. ఇవి జూన్ నెలాఖరులో ప్రారంభమై, 2-3 నెలల పాటు దేశవ్యాప్తంగా కొనసాగుతాయని ఆయన స్పష్టం చేశారు. అలాగే, తృణమూల్ కాంగ్రెస్(టీఎంసీ) పార్టీ కాంగ్రెస్‌లో విలీనం కానుందని వస్తున్న వార్తలు పూర్తిగా నిరాధారమైనవని స్పష్టం చేశారు. మధ్యప్రదేశ్‌లో కాంగ్రెస్ అభ్యర్థి మీనాక్షి నటరాజన్ నామినేషన్ పత్రాలను తిరస్కరించాన్ని ఆయన తప్పుబట్టారు. ఇతర పార్టీల ఎంపీలతో రాజీనామా చేయించి బీజేపీలో చేర్చుకోవడం 'సీటు దొంగతనం' లాంటిదని విమర్శించారు. కాంగ్రెస్ కమిటీ సమావేశం అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వేణుగోపాల్ ఈ మేరకు వ్యాఖ్యానించారు.జరిగిన సమావేశంలో మీనాక్షి నటరాజన్ రాజ్యసభ ఎన్నికల నామినేషన్ అంశంపై కూలంకషంగా చర్చించాం. రాజ్యసభలో మెజారిటీని సాధించడానికి వారు అనుసరిస్తున్న విధానం ఇది. టీఎంసీ కాంగ్రెస్‌లో విలీనం అవుతుందనే ప్రచారం పూర్తిగా నిరాధారమైనదని, అవి కేవలం పుకార్లు మాత్రమేనని స్పష్టం చేశారు. ఈ వార్తల్లో ఎలాంటి నిజం లేదని కొట్టిపారేశారు. కాంగ్రెస్ పార్టీ తన రాజకీయ కార్యాచరణను స్వతంత్రంగా కొనసాగిస్తోందని, టీఎంసీ కూడా తన పార్టీ విధానాల ప్రకారమే ముందుకు సాగుతోందని తెలిపారు. ఈరోజు (గురువారం) ఢిల్లీ ఇందిరా భవన్‌లో కాంగ్రెస్ నేతల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై కాంగ్రెస్ అగ్రనేతలు చర్చించారు. మూడు గంటల పాటు సుదీర్ఘంగా ఈ సమావేశం సాగింది. ఈ సమావేశంలో చర్చించిన విషయాలపై మీడియాతో కేసీ వేణుగోపాల్ మాట్లాడారు.దేశ రాజకీయాల్లో ప్రతిపక్ష పార్టీల మధ్య సమన్వయం, ఎన్నికల పొత్తులు వంటి అంశాలు వేరని కేసీ వేణుగోపాల్ వ్యాఖ్యానించారు. పార్టీల విలీనం గురించి జరుగుతున్న ప్రచారం మాత్రం వాస్తవాలకు దూరమని పేర్కొన్నారు. సోషల్ మీడియాలో వస్తున్న ఊహాగానాలను నమ్మొద్దని సూచించారు. ప్రస్తుతం కాంగ్రెస్, టీఎంసీ పార్టీల మధ్య విలీనానికి సంబంధించి ఎలాంటి చర్చలు జరగట్లేదని, అలాంటి ప్రతిపాదనలు కూడా లేవని కేసీ వేణుగోపాల్ స్పష్టత ఇచ్చారు. దీంతో కాంగ్రెస్‌లో టీఎంసీ విలీనం కానుందన్న ప్రచారానికి తెరపడినట్లైంది.ఇతర పార్టీల ఎంపీలతో రాజీనామా చేయించి, వారిని బీజేపీ ఎంపీలుగా మార్చుకుంటున్నారు. ఇది కేవలం ఓట్ల చోరీ మాత్రమే కాదు, ఏకంగా సీట్ల చోరీ. దీనిపై మేం న్యాయపరంగానూ, రాజకీయంగానూ పోరాడుతాం. అలాగే, దేశంలోని ప్రస్తుత రాజకీయ పరిస్థితులపై, ముఖ్యంగా ఆర్థిక సంక్షోభంపై కూడా మా సమావేశంలో చర్చించాం. పెట్రోల్, డీజిల్, ఎల్‌పీజీ గ్యాస్ ధరలు రోజురోజుకూ పెరుగుతున్నాయి. ప్రజలు తీవ్ర ఇబ్బందుల్లో ఉన్నారు, కానీ ప్రభుత్వం ఎటువంటి చర్యలూ తీసుకోవడం లేదు. అలాగే, దేశంలో నిరుద్యోగం తారాస్థాయికి చేరింది. ఎంఎస్ఎంఈ రంగం పూర్తిగా దెబ్బతింది. యువత తమ భవిష్యత్తు గురించి తీవ్ర ఆందోళన చెందుతున్నారు."

TGTEL/25/A1132
జనంవార్త
ప్రతి అక్షరం.. జనం కోసం..

# మమత అరాచకాలకు కాంగ్రెస్ అండ !

మామూలు వావాయి చెప్పులు...ముతక చీర..చంకలో సంచీ వేసుకుని సామాన్య స్త్రీలా కనిపించే ఆహార్యంతో ..పదిహేనేళ్లపాటు బెంగాల్‌ను ఏలిని మమతా బెనర్జీ, ఆ రాష్ట్రాన్ని ఎంతమేరకు భ్రష్టు పట్టించాలో అంతగా భ్రష్టు పట్టించారు. ఏం సాధించారంటే ఏమీ లేదు. అధికారం కోసం ఎంతకైనా తెగించడం అలవాటు చేసుకున్నారు. సంసారం పిల్లలు లేరు. అయినా మేనల్లుడిని పెట్టుకుని బెంగాల్‌లో రాజ్యమేలారు. నందిగ్రామ్‌తో రాష్ట్రంలోకి పరిశ్రమలు రాకుండా అడ్డుకుని, ప్రజల్లో మంచి ఇమేజ్ సాధించి..అదే ప్రజలను రాచిరంపాన పెట్టిన రాక్షసిగా పేరుగడించారు. పదిహేనేళ్లుగా అధికార మదంతో తనకు తిరుగులేదనిపించారు. అన్నింటికి మించి భారత భద్రతకు విఘాతం కలిగించారు. పొరుగునే ఉన్న బంగ్లాదేశీయులు యధేచ్ఛగా బెంగాల్లోకి గోడదూకారు. ఇక్కడే తిష్టవేశారు. వారిని ఓటు బ్యాంకుగా మలచుకున్న మమత బెనర్జీ దేశానికి సవాల్ విసిరిన అక్రమ వలసదారుల ఆగడాలను గుర్తించలేదు. తనకు తిరుగులేదని భావించి అనరాచక పాలనకు తెరతీసారు. రేప్‌లు, మర్డర్లు, దోపిడీలు, దొమ్మీలు జరుగుతున్నా.. పట్టించుకోలేదు. సామాన్యులు భయంభయంగా బతికారు. బిజెపి దెబ్బతో ఇప్పుడు దిమ్మతిరిగి నేలమీద పడ్డారు. తన ఉనికికే సవాల్‌గా మారింది. దీంతో కాంగ్రెస్‌తో కాళ్బేరానికి వచ్చారు. అందుకే మమతాబెనర్జీకి వరుస దెబ్బలు తగులుతున్నాయి. టీఎంసీ సీనియర్ నేత సుఖేందు శేఖర్ రాయ్ తన రాజ్యసభ సభ్యత్వానికి రాజీనామా చేసిన 3 రోజులకే మరో ఎంపీ సుష్మితా దేవ్ తన రాజ్యసభ సభ్యత్వానికి రాజీనామా చేశారు. అనంతరం ఆమె అస్సాం సీఎం హిమంత శర్మతో సమావేశమయ్యారు. త్వరలో ఆమె బీజేపీలో చేరతారని సమాచారం. అస్సాంకు చెందిన సుష్మితా దేవ్ కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ కేంద్ర మంత్రి సంతోష్ మోహన్ దేవ్ కుమార్తె. గతంలో ఆమె అస్సాంలోని సిల్చార్ నుంచి గెలుపొందారు. ఇకపై అస్సాంలోనే రాజకీయాలు చేస్తానని, బెంగాల్‌లో కాదని ఆమె స్పష్టం చేశారు. తాజాగా ప్రకాశ్ చిక్ బరైక్ రాజ్యసభ సభ్యత్వానికి రాజీనామా చేశారు. దీంతో అక్కడ దాదాపు టిఎంసి ఖాళీ అవుతోంది. నిజానికి ప్రాంతీయ పార్టీలు ఇంతగా దెబ్బతిన్న దాఖాలు ఏ రాష్ట్రం లోనూ లేవు. మమత మీద విశ్వాసం లేదంటే ఆమె ఎంతగా నియంతలా వ్యవహరించారో తెలిసిపోతోంది. ఇప్పటికే అసెంబ్లీలో ఎమ్మెల్యేలు వేరుకుంపటి పెట్టుకున్నారు. టీఎంసీకి చెందిన 19 మంది ఎంపీలు తిరుగుబాటు చేసి వేరుకుంపటి పెట్టుకున్నారు. ఈ బృందానికి టీఎంసీ సీనియర్ ఎంపీ కాకోలీ ఘోష్ నేతృత్వం వహిస్తున్నారు. దీదీకి అత్యంత విధేయంగా ఉన్న శత్రుఘ్న సిన్హా, యూసుఫ్ పఠాన్, సయాని ఘోష్ కూడా తిరుగుబాటు బృందంతో చేతులు కలిపారు. జగదీశ్ చంద్ర మసునియా, ఖలి ఉర్ రహమాన్, అబు తాహిర్ ఖాన్, పార్ధ భౌమిక్, బాపి హల్దార్, మాలా రాయ్, మితాలీ బాగ్, దీపక్ అధికారి, కాలీపాద సొరేన్, జూన్ మాలియా, అరూప్ చక్రవర్తి, షర్మిలా సర్కార్, అసిత్ కుమార్, శతాబ్ది రాయ్, రచనా బెనర్జీ కూడా తిరుగుబాటుదారుల బృందంలో ఉన్నారు. టీఎంసీకి లోక్‌సభలో 28 మంది సభ్యులుండగా 19 మంది రెబల్స్‌గా ప్రకటించుకున్నారు. మరోవైపు పశ్చిమబెంగాల్ శాసనసభకు ఇటీవల ఎన్నికైన 80 మంది టీఎంసీ ఎమ్మెల్యేల్లో 64 మంది తిరుగుబాటు చేశారు. పశ్చిమ బెంగాల్‌లో టీఎంసీ ఎమ్మెల్యేలు, ఎంపీల్లో చీలికలు, నేతల రాజీనామాల నేపథ్యంలో ఆ పార్టీని జాతీయ కాంగ్రెస్ పార్టీలో విలీనం చేయాలని కాంగ్రెస్ పార్టీ నేత సోనియాగాంధీ ప్రతిపాదించినట్టు సమాచారం. మమతను దారికి తెచ్చుకోవడానికి, బెంగాల్లో కాలు మోపడానికి కాంగ్రెస్‌కు ఇదొక్కటే అవకాశం. అయితే ఈ ప్రతిపాదనపై స్పందించేందుకు కొంత సమయం కావాలని టీఎంసీ అధినేత్రి మమతా బెనర్జీ కోరినట్టు సమాచారం. ఇటీవల జరిగిన బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో టీఎంసీ అధికారం కోల్పోయి, బీజేపీ పాలన ప్రారంభమైన దరిమిలా.. టీఎంసీలో అంతర్గత కుమ్ములాటలు ప్రారంభమయ్యాయి. మరోవైపు బీజేపీ నుంచి ఒత్తిళ్లు కూడా పెరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో బీజేపీ ఒత్తిళ్ల నుంచి బయటపడేందుకు టీఎంసీని కాంగ్రెస్‌లో విలీనం చేయడమే పరిష్కారమని సోనియా సూచించినట్టు తెలిసింది. మరోవైపు, అభిషేక్ బెనర్జీ కాంగ్రెస్ నేత రాహుల్‌తో భేటీ అయ్యారు.టీఎంసీ అగ్రనేతలుగా ఉన్న వారు పార్టీపై తిరుగుబాటు జెండా ఎగరేయడంతో పాటు బీజేపీ నేతృత్వంలోని ఎన్డీయే కూటమికి మద్దతిస్తామని ప్రకటించారు. దీంతో పార్టీ భవితవ్యంపై మమత తల్లడిల్లుతున్నారు. భవిష్యత్తులో వచ్చే ఎన్నికల్లో ఏవిధంగా ముందుకు సాగాలన్నది మరింత ఇబ్బందికరంగా మారింది. 64 మంది ఎమ్మెల్యేలు.. రితబ్రత బెనర్జీ నేతృత్వంలో చీలిపోగా, 28 మంది ఎంపీల్లో 20 మంది కకోలీ ఘోష్ దస్తీదార్ నేతృత్వంలో విడిపోయి.. ఎన్డీయేకు మద్దతిస్తామని, తమను ప్రత్యేక సమూహంగా గుర్తించాలని లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాకు




లేఖరాశారు. ఈ పరిణామాలతో టీఎంసీ పార్టీ మమత చేతుల్లోంచి జారిపోయే ప్రమాదం ఏర్పడింది. చీలిక వర్గాలకు 'గుర్తింపు' లభిస్తే.. పార్టీ గుర్తు, జెండా సహా టీఎంసీ ఆస్తులపైనా హక్కులు లభించే అవకాశం ఉంది.

ఈ నేపథ్యంలో మమతా బెనర్జీ ఢిల్లీలో సోనియాగాంధీని కలుసుకుని సుదీర్ఘంగా చర్చలు జరిపారు. అనంతరం బుధవారం కూడా మరోసారి ఇరువురు భేటీ అయ్యారు. ఈ సందర్భంగానే సోనియాగాంధీ.. విలీన ప్రతిపాదనను మమత ముందు ఉంచారని టీఎంసీ వర్గాలు చెబుతున్నాయి. కాంగ్రెస్‌లో విలీనం చేయడం ద్వారా బలమైన ప్రతిపక్షంగా బీజేపీని ఎదుర్కొనేందుకు అవకాశం ఉంటుందని ఆమె సూచించారని పేర్కొన్నాయి. టీఎంసీని కాంగ్రెస్‌లో విలీనం చేస్తే, మమతా బెనర్జీకి కాంగ్రెస్ జాతీయ ఉపాధ్యక్షురాలి పదవితోపాటు ఆమె మేనల్లుడు అభిషేక్ బెనర్జీకి ప్రధాన కార్యదర్శి పదవులు ఇస్తామని సోనియాగాంధీ హామీ ఇచ్చినట్టు తెలిపాయి. ఈ ప్రతిపాదనపై తక్షణమే నిర్ణయం తీసుకోలేనని, కొన్ని రోజుల సమయం కావాలని మమత కోరినట్టు టీఎంసీ వర్గాలు వెల్లడించాయి.టీఎంసీ విలీన ప్రతిపాదన వార్తలపై బెంగాల్ కాంగ్రెస్ విభాగం సీనియర్ నాయకులు తీవ్రస్థాయిలో స్పందిస్తున్నారు. అక్రమార్కులు, అన్యాయాలు చేసిన పార్టీని కాంగ్రెస్‌లో ఎలా కలుపుకొంటారని నిలదీస్తున్నారు. అధికారికంగా దీనిపై ప్రకటన వచ్చాక తమ నిర్ణయం వెల్లడిస్తామని కొందరు నేతలు తెలిపారు. దీంతో కాంగ్రెస్‌కు కూడా చిక్కులు తప్పేలా లేవు. గతంలో కాంగ్రెస్ పార్టీతోనే రాజకీయాల్లోకి ప్రవేశించిన మమత.. 28 ఏళ్ల కిందట 1998లో కాంగ్రెసతో విభేదించి తృణమూల్ కాంగ్రెస్ పార్టీని ఏర్పాటు చేసుకున్నారు. వరుసగా మూడు సార్లు బెంగాల్ ఎన్నికల్లో విజయం దక్కించుకుని అధికారంలోకి వచ్చారు.అయితే ఆమె పార్టీని కూడా సరిగా నడపలేరని తాజా పరిణామాలు రుజువు చేస్తున్నాయి. ఎన్నో అక్రమాలు చేఇవుంటే తప్ప ఇప్పుడు బిజెపికి భయపడాల్సిన అవసరం లేదు. కానీ అరాచక పాలన సాగించిన పాపానికి ఆమెకు భవిష్యత్ ఉంటుందా అన్నది అనుమానమే.



# నామినేషన్ తిరస్కరణ వ్యవహారం

**• సుప్రీం కోర్టులో మీనాక్ష నటరాజన్ పిటిషన్**

**• నేడు విచారణ చేస్తామని చెప్పిన సుప్రీం**

**న్యూఢిల్లీ,జూన్11:** మధ్యప్రదేశ్ నుంచి మీనాక్షి నటరాజన్ రాజ్యసభకు దాఖలు చేసిన నామినేషన్ తిరస్కరణకు గురైన క్రమంలో.. ఈ అంశంపై తక్షణమే విచారణ చేపట్టాలని మీనాక్షి గురువారం సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఆ పిటీషన్‌పై శుక్రవారం విచారణ చేపట్టనున్నట్లు సుప్రీంకోర్టు వెల్లడించింది. మీనాక్షీ తరపున సీనియర్ న్యాయవాది అభిషేక్ సింఘ్వీ వాదిస్తున్నారు. తప్పుడు రీతిలో మీనాక్షి నామినేషన్‌ను తిరస్కరించినట్లు ఆయన కోర్టుకు తెలిపారు. కానీ రాజ్యసభ ఎన్నిక ప్రక్రియ ముగిసిన తర్వాతే ఎలక్షన్ పిటీషన్ నమోదు చేయాలని మీనాక్షికి సుప్రీంకోర్టు చెప్పినట్లు తెలుస్తోంది. జస్టిస్ ప్రశాంత్ కుమార్ మిశ్రా, జస్టిస్ ఏఎస్ చందూర్కర్‌తో కూడిన ధర్మాసనం ఈ కేసు విచారణకు ఆమోదించింది. మధ్యప్రదేశ్‌లో మూడు రాజ్యసభ సీట్ల కోసం జూన్ 18వ తేదీన ఎన్నికలు జరగనున్నాయి. అయితే మంగళవారం అనూహ్య పరిణామం చోటుచేసుకున్నది. మధ్యప్రదేశ్ రాజ్యసభ ఎన్నికల రిటర్నింగ్ ఆఫీసర్ అరవింద్ శర్మ అకస్మాత్తుగా మీనాక్షీ నటరాజన్ పిటీషన్‌ను తిరస్కరించారు. దీంతో కాంగ్రెస్ పార్టీకి జలక్ తగిలింది. మీనాక్షి అసంపూర్ణంగా డాక్యుమెంట్లు సమర్పించినట్లు అరవింద్ శర్మ తన ఆదేశాల్లో పేర్కొన్నారు. తనపై కోర్టు కేసు ఉన్న విషయాన్ని ఆమె ఫామ్ 26లో పొందుపరచలేదని ఆర్వో తెలిపారు. 2025 అక్టోబర్‌లో హైదరాబాద్ కోర్టుకు నోటీసుకు నటరాజన్ స్పందించారని, కానీ ఫామ్ 26లో ఈ విషయాన్ని చెప్పలేదని రిటర్నింగ్ ఆఫీసర్ తెలిపారు. తెలంగాణలో మీనాక్షీపై కేసు నమోదు అయ్యిందని బీజేపీ అభ్యర్థి మహేశ్ కేవత్ తన ఫిర్యాదులో పేర్కొన్నారు. జూన్ 8వ తేదీన నామినేషన్ ఫైలింగ్‌కు చివరి తేది. మంగళవారం రోజున ఆ పేపర్లను స్క్రూటినీ చేశారు. దీంతో కాంగ్రెస్ నాయకురాలు మీనాక్షి నాటరాజన్ తన నామినేషన్‌ను తిరస్కరించినందుకు సవాల్ చేస్తూ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. తన పిటిషన్‌పై అత్యవసర విచారణ చేపట్టాలని ఆమె కోర్టును కోరారు. శుక్రవారం ఈ పిటిషన్‌పై విచారణ జరపనున్నట్లు సుప్రీంకోర్టు వెల్లడించింది. రాజ్యసభ ఎన్నికలు జూన్ 18న జరగనున్నాయి. ఈ నేపథ్యంలో మధ్యప్రదేశ్ నుంచి మీనాక్షి నటరాజన్ జూన్ 9వ తేదీన నామినేషన్ దాఖలు చేశారు. మీనాక్షి నటరాజన్ ప్రస్తుతం అఖిల భారత కాంగ్రెస్ కమిటీ (ఏఐసిసి) నుంచి తెలంగాణ ఇన్‌ఛార్జ్‌గా ఉన్నారు.

# కవిత టిఆర్ఎస్ పార్టీకి చిక్కులు

**పార్టీ గుర్తింపుపై ఇసికి అభ్యంతరాలు**

**న్యూఢిల్లీ,జూన్11:** ఎమ్మెల్సీ కవిత కొత్త రాజకీయ పార్టీ పేరు చుట్టూ ఆసక్తికర పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. 'తెలంగాణ రక్షణ సేన' టిఆర్ఎస్ పార్టీకి ఊహించని అడ్డంకులు ఎదురవుతున్నాయి. ఈ పేరుపై ఇప్పటికే పలు అభ్యంతరాలు కేంద్ర ఎన్నికల సంఘం దృష్టికి వెళ్లడంతో రాజకీయ వర్గాల్లో ఉత్కంఠ నెలకొంది. కవిత పార్టీ ప్రకటనకు ముందే మహారాష్ట్రలోని సోలాపూర్ కేంద్రంగా పనిచేస్తున్న 'తెలంగాణ రాష్ట్రసామాజిక సేన' కూడా 'టీఆర్ఎస్' అనే పేరు తమ పార్టీకి కేటాయించాలని కేంద్ర ఎన్నికల సంఘాన్ని ఆశ్రయించినట్లు సమాచారం. సోలాపూర్‌కు చెందిన దయానంద్ మహాదేవ్ మామ్‌డ్యాల్ ఈ మేరకు కవిత పార్టీ ప్రకటనకు ఒక రోజు ముందే ఈసీఐకి దరఖాస్తు చేసినట్లు తెలుస్తోంది. ఇక కవిత పార్టీ పేరుపై భారత్ రాష్ట్ర సమితి కూడా తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. 14 ఏళ్ల తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో 'టిఆర్ఎస్ అనే పేరు తెలంగాణ ప్రజల భావోద్వేగాలతో ముడిపడి ఉందని, ఇప్పటికీ గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు బీఆర్ఎస్‌ను 'టీఆర్ఎస్'గానే గుర్తిస్తున్నారని పేర్కొంటూ ఆ పేరును ఇతరులకు కేటాయించవద్దని ఈసీఐకి అధికారిక ఫిర్యాదు చేసింది. అంతేకాకుండా, కవిత పత్రికల్లో ఇచ్చిన ప్రకటనపై కూడా పెద్ద ఎత్తున అభ్యంతరాలు వ్యక్తమయ్యాయి. టిఆర్ఎస్ పేరును కేటాయించడంపై దాదాపు 600 నుంచి 700 వరకు ప్రజా అభ్యంతరాలు ఎన్నికల సంఘానికి అందినట్లు తెలుస్తోంది. తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం వద్ద ఇప్పటికే 'ఝఖా' పేరుతో నమోదైన మరికొన్ని రాజకీయ పార్టీలు కూడా అభ్యంతరం వ్యక్తం చేస్తున్నాయి. 'తెలంగాణ రాజ్య సమితి' పేరుతో నమోదైన మరో రాజకీయ పార్టీ కూడా టిఆర్ఎస్ పేరును ఉపయోగించడాన్ని వ్యతిరేకిస్తూ ఎన్నికల సంఘాన్ని ఆశ్రయించింది. ఈ వివాదంపై వివరణ ఇచ్చేందుకు కవిత ప్రతినిధుల బృందం కూడా ఎన్నికల సంఘాన్ని కలిసేందుకు సిద్ధమవుతున్నట్లు సమాచారం. భారీ సంఖ్యలో అభ్యంతరాలు వ్యక్తమవుతుండటంతో కవిత కొత్త రాజకీయ పార్టీకి 'టీఆర్ఎస్' పేరు దక్కుతుందా లేదా అన్నది ఇప్పుడు రాజకీయ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది.



# ఒమన్ తీరంలో భారతీయ నౌకపై దాడి ఘటన

**• కాల్పుల్లో ముగ్గురు నావికుల మృతి: ధృవీకరించిన మంత్రి**

**న్యూఢిల్లీ,జూన్11:** ఒమన్ తీరంలో భారతీయ సిబ్బందితో ప్రయాణిస్తున్న సెటెబె వాణిజ్య నౌకపై అమెరికా జరిపిన దాడి కలకలం సృష్టించింది. దాడి సమయంలో నౌకలో 24 మంది భారతీయ సిబ్బంది ఉండగా.. వారిలో ముగ్గురు నావికులు ప్రాణాలు కోల్పోయారు. ఈ విషయాన్ని షిప్పింగ్ మినిస్టర్ సర్బానంద సోనోవాల్ ధ్రువీకరించారు. ఇది విషాదకరమైన ఘటన అని, ఆ ముగ్గురి మృతదేహాలను స్వాధీనం చేసుకున్నామని చెప్పారు. మృతులను డెక్ క్యాడెట్ ఆదిత్య శర్మ, ఇంజిన్ ఫిట్టర్ శివానంద్ చౌరాసియా, చీఫ్ ఇంజినీర్ పట్నాల సురేశ్‌గా గుర్తించారు. సురేశ్ తెలుగు రాష్ట్రాలకు చెందిన వ్యక్తిగా తెలుస్తోంది. తమ దిగ్బంధనాన్ని ఉల్లంఘిస్తూ ఇరాన్ నుంచి చమురు రవాణా చేసేందుకు ప్రయత్నించినందుకే ట్యాంకర్‌పై కాల్పులు జరిపామని అమెరికా సైన్యం తెలిపింది. ఈ దాడిని భారత్ తీవ్రంగా ఖండించింది. అమెరికా చర్యపై



ఆగ్రహం వ్యక్తంజేసింది. పశ్చిమాసియాలో వాణిజ్య నౌకలు, పౌర మౌలిక వసతులను లక్ష్యంగా చేసుకోవడాన్ని ఆపేయాలని... అంతర్జాతీయ జలమార్గాల్లో రవాణా స్వేచ్ఛగా జరగాలని పేర్కొంది. అంతేగాకుండా దిల్లీలో అమెరికా దౌత్యాధికారి జేసన్ మీక్స్‌ను పిలిపించి తీవ్ర నిరసన తెలిపింది. 24 మంది భారతీయులున్న మరో నౌకపై ఒమన్ తీరంలో అమెరికా నౌకాదళం మూడు రోజుల కిందట దాడి చేసిన సంగతి తెలిసిందే. ఇదిలా ఉండగా.. భారతీయ సిబ్బంది ఉన్న మరో నౌకపై తాజాగా దాడి జరిగింది. ఒమన్ తీరంలో ఆ నౌకపై అమెరికా మిలిటరీ దాడి చేసింది. వారంరోజుల వ్యవధిలో భారతీయ సిబ్బంది ఉన్న నౌకలపై అమెరికా దాడి చేయడం ఇది మూడోసారి కావడం గమనార్హం. తాజా ఘటనను ఒమన్‌లోని భారత ఎంబసీ వెల్లడించింది. ఈ రోజు ఉదయం ఒమన్‌లోని షినాస్ పోర్టు సమీపంలో నౌకపై దాడి జరిగింది. పరిస్థితిని నిశితంగా గమనిస్తున్నాం. స్థానిక అధికారులతో సమన్వయం చేసుకుంటున్నాం అని పేర్కొంది. ఈ నౌక పేరు జలవిహార్‌గా తెలుస్తోంది.

మానవాళికి జనంవార్త ప్రతి అక్షరం.. జనం కోసం.. TGTEL/25/A1132



## పెద్ది పై అల్లు అర్జున్ రివ్యూ.. బన్నీకి స్వీట్ రిప్లై ఇచ్చిన రామ్ చరణ్..

ప్రస్తుతం థియేటర్లలో భారీ వసూళ్లతో దూసుకుపోతున్న రామ్ చరణ్ సరికొత్త స్పోర్ట్స్ డ్రామా 'పెద్ది' చిత్రాన్ని చూసిన అల్లు అర్జున్, సోషల్ మీడియా వేదికగా చరణ్‌పై ప్రశంసల జల్లు కురిపించారు. తాజాగా బన్నీ ట్వీట్ కు రిప్లై ఇచ్చారు చరణ్. వీరిద్దరి సంభాషణ ఇప్పుడు అభిమానులను ఆకట్టుకుంటుంది. మరోవైపు బాక్సాఫీస్ వద్ద వసూళ్ల సునామీ సృష్టిస్తుంది పెద్ది.మెగా పవర్‌స్టార్ రామ్ చరణ్, ఉప్పెన ఫేమ్ బుచ్చిబాబు సన కాంబినేషన్‌లో వచ్చిన గ్రాండ్ విజువల్ వండర్ 'పెద్ది'. బాక్సాఫీస్ వద్ద కలెక్షన్ల సునామీ సృష్టిస్తూ కేవలం 5 రోజుల్లోనే రూ. 300 కోట్ల క్లబ్‌లోకి అడుగుపెట్టిన ఈ సినిమాపై టాలీవుడ్ ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ రివ్యూ ఇచ్చారు. సోషల్ మీడియా వేదికగా ఆయన 'పెద్ది' చిత్రయూనిట్‌పై ప్రశంసల వర్షం కురిపించారు. సినిమా చూసిన అనంతరం అల్లు అర్జున్ ఎక్స్ (ట్విట్టర్) వేదికగా స్పందిస్తూ.. "గత రాత్రి 'పెద్ది' సినిమా చూశాను. నా ప్రియమైన రామ్ చరణ్ నటన మైండ్ బ్లోయింగ్ అనిపించింది. ఒక రఫ్ అండ్ రా లుక్, అద్భుతమైన బాడీ ట్రాన్స్‌ఫార్మేషన్, అదిరిపోయే డాన్స్ మూవ్స్‌తో చరణ్ ప్రతి అంశంలోనూ అదరగొట్టాడు. నా బ్రదర్‌ని చూసి నిజంగా ఎంతో గర్వపడుతున్నాను. ఈ సినిమాకు వస్తున్న ప్రశంసలకు తను 100 శాతం అర్హుడు" అని కొనియాడారు. అలాగే హీరోయిన్ జాన్వీ కపూర్, జగపతి బాబు నటనతో పాటు, చరణ్‌ను అత్యున్నత స్థాయిలో చూపించిన దర్శకుడు బుచ్చిబాబుకు ప్రత్యేక అభినందనలు తెలిపారు.బన్నీ చేసిన ఈ ఎమోషనల్ అండ్ పవర్‌ఫుల్ రివ్యూపై రామ్ చరణ్ వెంటనే స్పందించారు. అల్లు అర్జున్ ట్వీట్‌ను రీట్వీట్ చేస్తూ.. "మీరు మాకు శుభాకాంక్షలు చెప్పడం నాకు, మా 'పెద్ది' టీమ్‌కు చాలా ప్రత్యేకం. మీరు మాపై చూపించిన ఈ ప్రేమకు ధన్యవాదాలు బ్రదర్. ఇక మీ సినిమా రాకా (రాక) కోసం నేను కూడా ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నాను" అంటూ రాసుకొచ్చారు. ఒకరి సినిమాలను మరొకరు సపోర్ట్ చేసుకుంటూ, చరణ్–బన్నీల మధ్య ఉన్న ఈ బంధాన్ని చూసి మెగా, అల్లు అభిమానులు ఫుల్ ఖుషీ అవుతున్నారు. ప్రస్తుతం ఈ ఇద్దరి సోషల్ మీడియా సంభాషణ నెట్టింట విపరీతంగా వైరల్ అవుతోంది.గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ హీరోగా, 'ఉప్పెన' ఫేమ్ దర్శకుడు బుచ్చిబాబు సానా దర్శకత్వంలో తెరకెక్కిన భారీ పాన్–ఇండియా చిత్రం 'పెద్ది'.ఈ సినిమా జూన్ 4, 2026న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదలై, ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంటోంది. పెద్ది పాత్రలో రామ్ చరణ్ అద్భుతమైన ప్రదర్శన ఇచ్చారు. క్రికెట్, కుస్తీ, రన్నింగ్.. ఇలా మూడు రకాల క్రీడలకు తగ్గట్టుగా తన బాడీ లాంగ్వేజ్‌ను, రూపాన్ని మార్చుకోవడానికి ఆయన పడిన కష్టం తెరపై స్పష్టంగా కనిపిస్తుంది. ముఖ్యంగా సెకండాఫ్‌లో వచ్చే కొన్ని ఎమోషనల్ సీన్స్‌లో ఆయన నటన ప్రేక్షకులను కన్నీళ్లు పెట్టిస్తుంది.

## కింగ్ నాగార్జున హెయిర్ సీక్రెట్ లీక్.

జుట్టు రాలడాన్ని అరికట్టి, మళ్లీ కొత్త జుట్టు పెరిగేలా చేసే ఆ రహస్యాలేంటో ఇప్పుడు చూద్దాం. నాగార్జున హెయిర్ కేర్ విషయంలో ఎలాంటి ఖరీదైన కెమికల్ ప్రొడక్ట్స్ వాడరని, పూర్తిగా సహజసిద్ధమైన పద్ధతులనే నమ్ముతారని ఈ ఇంటర్వ్యూ ద్వారా తెలిసింది. ఆయన తీసుకునే ఆహారమే ఆయన జుట్టు ఆరోగ్యానికి ప్రధాన కారణం.నిత్యం శరీరానికి అవసరమైన విటమిన్లు, ప్రొటీన్లు అందేలా చూసుకోవడం నాగార్జున అలవాటు. ముఖ్యంగా జుట్టు కుదుళ్లను బలంగా ఉంచేందుకు ఐరన్, బయోటిన్ ఎక్కువగా ఉండే కరివేపాకు, ఉసిరి, గుడ్డు వంటి ఆహార పదార్థాలను ఆయన డైట్‌లో భాగంగా చేసుకుంటారు. జుట్టు రాలడం తగ్గాలంటే కేవలం పైన రాసే నూనెలే కాదు, లోపలికి తీసుకునే పౌష్టికాహారం కూడా అంతే ముఖ్యమని ఈ చిట్కా నిరూపిస్తోంది.నిత్యం శరీరానికి అవసరమైన విటమిన్లు, ప్రొటీన్లు అందేలా చూసుకోవడం నాగార్జున అలవాటు. ముఖ్యంగా జుట్టు కుదుళ్లను బలంగా ఉంచేందుకు ఐరన్, బయోటిన్ ఎక్కువగా ఉండే కరివేపాకు, ఉసిరి, గుడ్డు వంటి ఆహార పదార్థాలను ఆయన డైట్‌లో భాగంగా చేసుకుంటారు. జుట్టు రాలడం తగ్గాలంటే కేవలం పైన రాసే నూనెలే కాదు, లోపలికి తీసుకునే పౌష్టికాహారం కూడా అంతే ముఖ్యమని ఈ చిట్కా నిరూపిస్తోంది.దీనితో పాటు, జుట్టు ఆరోగ్యానికి మానసిక ప్రశాంతత, తగినంత నిద్ర చాలా అవసరమని నాగార్జున నమ్ముతారు. ఒత్తిడి పెరిగినప్పుడు శరీరంలో హార్మోన్ల అసమతుల్యత ఏర్పడి జుట్టు విపరీతంగా రాలిపోతుంది. అందుకే క్రమం తప్పకుండా యోగా, ధ్యానం చేయడం వల్ల ఒత్తిడి తగ్గి, తలలో రక్తప్రసరణ బాగా జరుగుతుంది. ఇది జుట్టు కుదుళ్లను ఉత్తేజపరిచి, జుట్టు రాలడాన్ని అడ్డుకుంటుంది.దీనితో పాటు, జుట్టు ఆరోగ్యానికి మానసిక ప్రశాంతత, తగినంత నిద్ర చాలా అవసరమని నాగార్జున నమ్ముతారు. ఒత్తిడి పెరిగినప్పుడు శరీరంలో హార్మోన్ల అసమతుల్యత ఏర్పడి జుట్టు విపరీతంగా రాలిపోతుంది. అందుకే క్రమం తప్పకుండా యోగా, ధ్యానం చేయడం వల్ల ఒత్తిడి తగ్గి, తలలో రక్తప్రసరణ బాగా జరుగుతుంది. ఇది జుట్టు కుదుళ్లను ఉత్తేజపరిచి, జుట్టు రాలడాన్ని అడ్డుకుంటుంది.అలాగే, జుట్టుకు కెమికల్స్ ఎక్కువగా ఉండే షాంపూలను కాకుండా, మైల్డ్ షాంపూలను లేదా కుంకుడుకాయల వంటి సహజ సిద్ధమైన పదార్థాలను వాడటం ఎంతో మేలు చేస్తుంది. చివరగా, జుట్టు రాలడం అనేది ఒక రాత్రిలో మారేది కాదు. దీనికోసం క్రమశిక్షణతో కూడిన జీవనశైలి అవసరం. వారానికి కనీసం రెండు సార్లు తలకు గోరువెచ్చని కొబ్బరి నూనె లేదా బాదం నూనెతో బాగా మసాజ్ మారుతాయి.అలాగే, జుట్టుకు కెమికల్స్ ఎక్కువగా ఉండే షాంపూలను కాకుండా, మైల్డ్ షాంపూలను లేదా కుంకుడుకాయల వంటి సహజ సిద్ధమైన పదార్థాలను వాడటం ఎంతో మేలు చేస్తుంది. చివరగా, జుట్టు రాలడం అనేది ఒక రాత్రిలో మారేది కాదు. దీనికోసం క్రమశిక్షణతో కూడిన జీవనశైలి అవసరం. వారానికి కనీసం రెండు సార్లు తలకు గోరువెచ్చని కొబ్బరి నూనె లేదా బాదం నూనెతో బాగా మసాజ్ చేయడం వల్ల తలలో తేమ శాతం పెరిగి, జుట్టు కుదుళ్లు దృఢంగా మారుతాయి.



## దేవీ శ్రీకి జోడీగా లేటెస్ట్ సెన్సేషన్



బలగం సినిమాతో ఒక్కసారిగా ప్రేక్షకుల మనసులు దోచేశాడు వేణు. కమెడియన్ గా ప్రస్థానం మొదలు పెట్టి ఆతర్వాత దర్శకుడిగా మారాడు. కెరీర్ బిగినింగ్ లో చిన్న చిన్న పాత్రల్లో కనిపించిన వేణు, ఆతర్వాత కమెడియన్ గా రాణించాడు. సినిమాలతో పాటు జబర్దస్త్ లాంటి కామెడీ షోలో ఎన్నో స్కిట్స్ చేసి నవ్వులు పూయించాడు. ఇక దర్శకుడిగా మారి చేసిన మొదటి సినిమా బలగం ఎంత పెద్ద విజయం సాధించిందో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ఈ సినిమాకు ఏకంగా నేషనల్ అవార్డు కూడా వచ్చింది. బలగం లాంటి సినిమా చేసిన తర్వాత వేణు గ్యాప్ ఇచ్చి ఇప్పుడు ఎల్లమ్మ సినిమాతో రాబోతున్నాడు. ఈ సినిమాతో హీరోగా పరిచయం అవుతున్నాడు రాక్ స్టార్ దేవి శ్రీ ప్రసాద్.ఇప్పటికే ఈ సినిమా నుంచి విడుదలైన పోస్టర్స్, వీడియో గ్లింప్స్ ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. కాగా ఇప్పుడు ఈ సినిమాలో హీరోయిన్ గా ఎవరు నటిస్తున్నారు అన్నది ఆసక్తికరంగా మారింది. ఇప్పటికే ఈ సినిమాలో హీరోయిన్ గా సాయి పల్లవి నటిస్తుందని టాక్ వచ్చింది.. ఆ తర్వాత ఆమె కాదు కీర్తిసురేష్ నటిస్తుందని వార్తలు వచ్చాయి. ఆతర్వాత ఆమె కాదు మృణాల్ ఠాకూర్ ని వార్తలు వినిపించాయి. ఇక ఇప్పుడు మరో హీరోయిన్ అంటున్నారు.ఆమె మరెవరో కాదు.. ప్రేమలు , డ్యూడ్ సినిమాతో క్రేజ్ తెచ్చుకున్న మమిత బైజు. ఈ చిన్నదానికి తెలుగులోనూ మంచి గుర్తింపు తెచ్చుకుంది. ఇటీవలే ధనుష్ నటించిన కర సినిమాలో నటించింది. అలాగే దళపతి విజయ్ నటించిన జననయగాన్ సినిమాలోనూ నటించింది. ఇక ఇప్పుడు ఈ చిన్నది డైరెక్ట్ గా తెలుగులోకి అడుగుపెట్టనుందని తెలుస్తుంది. ఎల్లమ్మ సినిమాలో మమిత హీరోయిన్ గా నటిస్తుందని టాక్ వినిపిస్తుంది. ఎమోషనల్ అండ్ పవర్ ఫుల్ స్టోరీతో తెరకెక్కుతున్న ఎల్లమ్మ సినిమాలో మమిత హీరోయిన్ గా నటిస్తుందా.? లేదా.? అన్నది సినిమా టీమ్ నుంచి అఫీషియల్ అనౌన్స్ వచ్చే వరకు డౌటే.. చూడాలి మరి ఏం జరుగుతుందో..

## డైరెక్టర్ రామ్ గోపాల్ వర్మకు భారీ ఊరట



ప్రముఖ సినీ దర్శకుడు రామ్‌గోపాల్ వర్మకు తెలంగాణ హైకోర్టులో ఊరట లభించింది. ఆయనపై నాంపల్లి మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ కోర్టులో పెండింగ్‌లో ఉన్న రెండు క్రిమినల్ కేసుల విచారణను రద్దు చేయాలంటూ దాఖలు చేసిన పిటిషన్లపై విచారణ చేపట్టిన న్యాయస్థానం.. తదుపరి ఉత్తర్వులు వెలువడే వరకు దిగువ కోర్టుకు వ్యక్తిగతంగా హాజరుకావాల్సిన అవసరం లేదని మినహాయింపు ఇచ్చింది. అలాగే పోలీసులు, ఫిర్యాదుదారులకు నోటీసులు జారీ చేసింది. న్యాయమూర్తి జగన్నగారి శ్రీనివాస్ రావు ఈ పిటిషన్లను విచారించారు. నాంపల్లిలోని మూడో అదనపు చీఫ్ మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ కోర్టులో పెండింగ్‌లో ఉన్న క్రిమినల్ కేసు నంబర్లు 9473/2020, 9469/2020లను కొట్టివేయాలని, తదుపరి విచారణపై స్టే విధించాలని వర్మ తరఫు న్యాయవాది రాజగోపల్లవన్ తాయి వాదనలు వినిపించారు.ఈ కేసుల మూలాలు 2018లో విడుదలైన 'జీఎస్టీ (గాడ్, సెక్స్ అండ్ ట్రూత్)' షార్ట్ ఫిల్మ్ వివాదంలో ఉన్నాయి. అమెరికన్ అడల్ట్ ఫిల్మ్ నటి మియా మాల్కోవా ప్రధాన పాత్రలో రూపొందిన ఈ చిత్రంపై అప్పట్లో తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైంది. మహిళలను కేవలం లైంగిక వస్తువులుగా చూపించారంటూ పలు మహిళా సంఘాలు ఆందోళనలు చేపట్టాయి. వివాదం తీవ్రరూపం దాల్చిన నేపథ్యంలో వర్మ పలు టెలివిజన్ చర్చా



## ప్రభాస్, రామ్ చరణ్ సినిమాల్లో నటించింది

చాలా మంది అందాల భామలు అవకాశాల కోసం ఎన్నో రకాలుగా ప్రయత్నిస్తూ ఉంటారు. వారిలో ఈ ముద్దుగుమ్మ ఒకరు. కెరీర్ బిగినింగ్ లో చిన్న చిన్న పాత్రల్లో కనిపించిన ఆమె ఆతర్వాత హీరోయిన్ గా మారింది. తన నటనతో ఎంతో మంది అభిమానులను ఆకట్టుకుంది ఈ వయ్యారి భామ. ఇంతకూ ఆమె ఎవరో గుర్తుపట్టారా.? ఆ ముద్దుగుమ్మ మన తెలుగమ్మాయే.. ఆమె మరెవరో కాదు.. చిన్న చిన్న పాత్రలు చేసి మంచి గుర్తింపు తెచ్చుకుంది నటి పూజిత పొన్నాడ. తెలుగుతో పాటు తమిళ్ లోనూ సినిమాలు చేసింది ఈ చిన్నది. 2015లో ఉప్మా తినేసింది అనే షార్ట్ ఫిలిం లో నటించింది. ఆతర్వాత 2016లో వచ్చిన తుంటరి పూజిత తొలిచిత్రం. ఈ సినిమా బాక్సాఫీస్ దగ్గర పెద్దగా ఆడలేదు. దాంతో ఆమెకు సరైన గుర్తింపు రాలేదు. ఆతర్వాత వచ్చిన ఊపిరి సినిమాలో నటించింది. చిన్న చిన్న పాత్రలు చేసి మంచి గుర్తింపు తెచ్చుకుంది నటి పూజిత పొన్నాడ. తెలుగుతో పాటు తమిళ్ లోనూ సినిమాలు చేసింది ఈ చిన్నది. 2015లో ఉప్మా తినేసింది అనే షార్ట్ ఫిలిం లో నటించింది. ఆతర్వాత 2016లో వచ్చిన తుంటరి పూజిత తొలిచిత్రం. ఈ సినిమా బాక్సాఫీస్ దగ్గర పెద్దగా ఆడలేదు. దాంతో ఆమెకు సరైన గుర్తింపు రాలేదు. ఆతర్వాత వచ్చిన ఊపిరి సినిమాలో నటించింది. ఆతర్వాత దర్శకుడు అనే సినిమా చేసింది. అదే సమయంలో రామ్ చరణ్ నటించిన రంగస్థలం సినిమాలో కీలక పాత్రలో కనిపించింది. ఈ సినిమాలో హీరో అన్నయ్య ప్రేమించే అమ్మాయిగా కనిపించింది. దాంతో ఈ చిన్నదానికి ఒక్కసారిగా క్రేజ్. పెరిగింది రంగస్థలం సినిమా తర్వాత వరుసగా సినిమాలు చేసి అలరించింది పూజిత పొన్నాడ. ఆతర్వాత దర్శకుడు అనే సినిమా చేసింది. అదే సమయంలో రామ్ చరణ్ నటించిన రంగస్థలం సినిమాలో కీలక పాత్రలో కనిపించింది. ఈ సినిమాలో హీరో అన్నయ్య ప్రేమించే అమ్మాయిగా కనిపించింది. దాంతో ఈ చిన్నదానికి ఒక్కసారిగా క్రేజ్. పెరిగింది రంగస్థలం సినిమా తర్వాత వరుసగా సినిమాలు చేసి అలరించింది పూజిత పొన్నాడ.రంగస్థలం సినిమా తర్వాత వరుసగా 17 –18 సినిమాల్లో నటించింది పూజిత కానీ ఆ సినిమాలు పెద్దగా ఆకట్టుకోలేదు. ప్రభాస్ కల్కి సినిమాలోనూ కనిపించింది. కానీ ఆమె పాత్ర కొంతసేపే ఉంటుంది. దాంతో హీరోయిన్ గా మంచి గుర్తింపు తెచ్చుకోవాలని ట్రై చేస్తుంది పూజిత పొన్నాడ. సినిమాలతో పాటు వెబ్ సిరీస్ లు కూడా చేస్తుంది ఈ అందాల భామ. రంగస్థలం సినిమా తర్వాత వరుసగా 17 –18 సినిమాల్లో నటించింది పూజిత కానీ ఆ సినిమాలు పెద్దగా ఆకట్టుకోలేదు. ప్రభాస్ కల్కి సినిమాలోనూ కనిపించింది. కానీ ఆమె పాత్ర కొంతసేపే ఉంటుంది. దాంతో హీరోయిన్ గా మంచి గుర్తింపు తెచ్చుకోవాలని ట్రై చేస్తుంది పూజిత పొన్నాడ. సినిమాలతో పాటు వెబ్ సిరీస్ లు కూడా చేస్తుంది ఈ అందాల భామ.

PUBLISHED AND OWNED BY **DUSARI KASTURI, PRINTER B SANDHYA RANI PRINTED AT M/S.KAKATIYA PRINTERS** 2-24-96/9, NEAR SRI KRISHNA PHARMA, LAXMINARAYANA NAGAR, IDA UPPAL, MEDCHAL MALKAJGIRI, TELANGANA - 500039, PUBLISHED AT H.NO. 9-875/104/3A, BAPUJI COLONY, NEAR VIJAYA HOSPITAL NAGARAM , MEDCHAL MALKAJ-GIRI, TELANGANA - 500083.,**EDITOR : DUSARI RAVINDER GOUD, PRGI REGISTRATION NUMBER TGTEL/25/A1132**, CELL :8522055889 MAIL ID:dusari kasturi9@gmail.com